




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 109 | ది.3-7-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## శివారాధన తొక్కిసలాటలో 120 మంది మృతి

**లక్నో,జూలై 2 (వార్తాప్రభ) :** ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ ఆధ్యాత్మిక కార్యక్రమం అనేక కుటుంబాల్లో పెను విషాదం నింపింది. హత్రస్ జిల్లాలో జరిగిన సత్సంగ్?లో తొక్కిసలాట జరిగింది. రతిభాన్‌పూర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరిగి 120 మంది ప్రాణాలు కోల్పోయారు. పెద్ద సంఖ్యలో భక్తులు గాయపడినట్లు తెలుస్తోంది. క్షతగాత్రుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే దగ్గర్లోని ఎటా ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర మార్గాలు చూడండి

● జనం ఇబ్బందులు తొలగించే విషయంలో తక్షణ చర్యలు, దీర్ఘకాలిక ప్రణాళికలు ఉండాలి ● నూతన ఇసుక విధానం, నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు త్వరలో ప్రత్యేక ప్రణాళిక ● రోడ్ల మరమ్మతుల ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించాలి ● పాలనలో మార్పు స్పష్టంగా కనిపించాలి.. అధికారులు వేగంగా పని చేయాలి : సమీక్షలో సిఎం నారా చంద్రబాబు నాయుడు ● ఇసుక, రోడ్లు, నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో వరుసగా సిఎం సమీక్షలు



**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీ, దెబ్బతిన్న రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. సచివాలయంలో ఆయా శాఖల మంత్రులు, అధికారులతో మంగళవారం సిఎం సమీక్షలు నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. దీనికి అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవాలి, దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రణాళికలు అమలు చేయాలనే విషయంపై నిర్ధిష్టమైన విధానాలతో అధికారులు పనిచేయాలని సిఎం అన్నారు.

**ఇసుక లభ్యత..నూతన ఇసుక పాలసీపై సమీక్ష..** మొదటి సమీక్షలో భాగంగా రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై సిఎం సమీక్షించారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సిఎం దృష్టికి తెచ్చారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు వివరించారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయని అధికారులు తెలిపారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్ లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని అధికారులు అన్నారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా నాడు ఎటువంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడుతూ తక్షణం నిర్మాణ రంగానికి అత్యవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉన్న ఇసుకను సరఫరా చేసేందుకు ఉన్న వెసులుబాటును చూడాలని సిఎం ఆదేశించారు. ఇసుక కొరత సమస్యను తీర్చడం, ధరలను నియంత్రించడంపై దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేని విధంగా నూతన ఇసుక పాలసీని రూపొందించాలన్నారు. దీని కోసం సమగ్ర సమాచారం, ఆలోచనలతో రావాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక విషయంలో ఎటువంటి అక్రమాలు, అవినీతికి అవకాశం లేని ప్రజలకు ఇబ్బందులు కలిగించని పాలసీని తీసుకొస్తాం అన్నారు.

**రహదారుల దుస్థితిపై రెండో సమీక్ష..** అనంతరం రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సిఎం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బతిన్నాయని సిఎం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే...తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ఫోకస్ పెట్టాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు..ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన కొత్త విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నప్పటికీ వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై ప్రణాళికను రూపొందించాలని సూచించారు. ఆర్థిక సమస్యలు ఉన్నా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని సిఎం అన్నారు.

**నిత్యవసర ధరల భారం తగ్గించాలి..** నిత్యవసర సరుకుల భారం తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలపై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లై శాఖ అధికారులు, మంత్రులతో సమీక్ష చేశారు. బియ్యం, కందిపప్పు, టమోటా, ఉల్లి ధరల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష చేశారు. డిమాండ్ కు సరిపడా సరఫరా లేక కంది పప్పు ధర అంతకంతకూ పెరుగుతోందని అధికారులు తెలిపారు. అలాగే టమోటా, ఉల్లిపాయల ధరలు ఒక్కోసారి అనూహ్యంగా పెరగడం వల్ల ప్రజలపై భారం పడుతోందని అధికారులు వెల్లడించారు. ధరల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలనేదానిపై ప్రణాళికతో రావాలని సిఎం సూచించారు. నిత్యవసర వస్తువుల ధరల నియంత్రణకు ఆయా సరుకుల దిగుమతుల కోసం అవసరమైన చోట కేంద్రంతో కూడా సంప్రదింపులు జరుపుదామని సీఎం అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 122 రైతు బజార్ లు ఉన్నాయని అధికారులు చెప్పగా వాటి నిర్వహణ సరిగా లేక వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశం నెరవేరడం లేదని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ మూడు సమీక్షలలో మంత్రులు కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ తో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వినూత్నంగా ఆలోచించండి.. ప్రజలకు జవాబుదారీగా ఉండాలి..

● తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి ● వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన ● నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష ● ఐఏఎస్ అధికారులకు సీఎం దిశానిర్దేశం ● త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు



**హైదరాబాద్,జూలై 2 (వార్తాప్రభ) :** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఏఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సుపరిపాలనను అందించి తీరాలని చెప్పారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని, ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని కోరారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రేటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు. విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి సీఎస్ను ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం గుర్తు చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు.

# స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తాము..

● గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతాం ● జల్ జీవన్ మిషన్ ద్వారా జనావాసాల్లోని త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తాం ● పర్యావరణానికి విఘాతం లేకుండా హొప్ ఐలాండ్ లో ఎకో-టూరిజం అభివృద్ధి చేస్తాం ● శాస్త్ర సాంకేతిక విభాగం ద్వారా గ్రామీణ విద్యార్థులలో నిబిడీకృతం ఉన్న వైజ్ఞానిక ప్రతిభను ప్రోత్సహిస్తాం ● అధికారులతో సమీక్షలో ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వెల్లడి



**కాకినాడ,జూలై 2 (వార్తాప్రభ) :** మంగళవారం ఉదయం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయిరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తాను నిర్వహిస్తున్న ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, వనమాడి వెంకటేశ్వరరావు, పంతం వెంకటేశ్వరరావు, జ్యోతుల వెంకట అప్పారావు, వరుపుల సత్యప్రభ, జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి సమీక్షను ప్రారంభించి, ఆయా శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, చేపట్టిన పనులు, వాటిని పూర్తిచేసేందుకు అవసరమైన నిధులను వివరించాలని అధికారులను కోరారు. తొలుత చేపట్టిన జిల్లా పరిషత్ సమీక్షలో జడ్పి సిఈఓ ఎ.శ్రీరామచంద్ర మూర్తి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్, మండల పరిషత్ ల జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు వాటితో చేపట్టిన పనులను ఉపముఖ్యమంత్రికి వివరించారు. 203 కోట్లు జడ్పి సాధారణ నిధులతో 472 పనులు చేపట్టగా 121 కోట్ల వ్యయంతో 281 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 191 పనులకు 91.77 కోట్లు నిధులు అవసరముందని తెలిపారు. అలాగే కాకినాడ జిల్లా పరిధి మండల పరిషత్ లలో 4.39 కోట్ల సాధారణ నిధులతో 269 పనులు చేపట్టి 2.35 కోట్ల వ్యయంతో 233 పనులు పూర్తయ్యాయని, మిగిలిన 31 పనులు పూర్తి చేసేందుకు 85.45 లక్షల నిధులు అవసరమని తెలియజేశారు. ఈ పనులు జిల్లా అంతటా జరిగా యా, లేక కొన్ని మండలల్లోనే జరిగాయా అనే అంశంపై నివేదిక సమర్పించాలని ఉపముఖ్యమంత్రి కోరారు. సమీక్షలో జడ్పి, ఎంపిపిలలో చేపట్టిన పనుల్లో ఎక్కవ రోడ్లు, డ్రెయిన్లు, బిల్డింగ్ పనులే ఉన్నయని, త్రాగునీరు, పారిశుధ్యం కోసం నిర్థేశించిన టైఅప్ నిధులను అందుకు వాడకుండా, నిర్మాణ పనులకు మళ్లించడం వల్ల ఆవాసాల్లో డయేరియా వంటి సమస్యలు ఎదురైయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాగే 2019 -2021 కాలానికి ఏపి మినరల్ డవలెప్ కార్పొరేషన్ జిల్లాలో వసూలు చేసిన ఇసుక సీనరేజి సుమారు 101 కోట్ల మొత్తాన్ని, 16.41 కోట్ల జిల్లాపరిషత్, మండల పరిషత్, పంచాయితీలకు జమచేయక పోవడం వల్ల స్థానిక సంస్థలు అభివృద్ధి, నిర్వహణ పనులకు అవసరమైన నిధులు కోల్పోయాన్నారు. జిల్లాలో 1 జడ్పిటిసి, 13 యంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగవలసి ఉందని జిల్లా కలెక్టర్ మంత్రికి తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ సమీక్షలో జిల్లాలోని 385 గ్రామపంచాయితీల్లోని 667 ఆవాసాల్లో 3384 హాండ్ పంపులు, 20 సిపిడబ్ల్యు స్కీములు, 551 పిడబ్ల్యూఎస్ స్కీములు, 214 ఎంపిడబ్ల్యూఎస్ స్కీములు నిర్వహణలో ఉన్నాయని ఆ శాఖ ఎస్ఈ ఎన్.వి.వి.సత్యన్నారాయణ మంత్రికి వివరించారు. సిపిడబ్లయూ స్కీముల నిర్వహణకు ఏడాదికి 16.83 కోట్లు నిధులు అవసరమని తెలిపారు, అలాగే పాతబడిన స్కీముల్లో పరికరాల మార్పుకు 5.93 కోట్లు, పిల్టర్ సాండ్ మార్చేందుకు 6 కోట్లు నిధులు కావలన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద జిల్లాలో 408 కోట్ల నిధులతో చేపట్టిన 874 పనుల ద్వారా 3.89 లక్షల ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు లక్ష్యానిగాను గత ఏప్రియల్ మాసాంతానికి 3.15 లక్షలు (81 శాతం) కనెక్షన్లు కల్పన పూర్తయిందన్నారు. జల్ జీవన్ మిషన్ క్రింద 1650 కోట్ల అంచనాతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో 32 మండలాలకు నీరందించేందుకు ప్రతిపాదించి మెగా సంస్థకు అప్పగించిన వాటర్ గ్రిడ్ పథకం, హెడ్ వర్క్స్ కొరకు అవసరమైన 14 ఎకరాల భూసేకరణ పూర్తి కాకపోవడం వల్ల పనులు ముందుకు సాగలేదని మంత్రికి వివరించారు. పిఠాపురం నియోజక వర్గంలో త్రాగనీటి సరఫరా సమీక్షలో పిఠాపురం సిపిడబ్ల్యు స్కీము క్రింద పిఠాపురం-రాపర్తి మధ్య హైవే అభివృద్ధి పనుల వల్ల పైపులైన్లు దెబ్బతిన్న ందున 17 ఆవాసాలకు నీటి సరఫరాలో ఎదురైన సమస్యను, యు.కొత్తపల్లి మండలంలో నాగులాపల్లి సిపిడబ్ల్యు స్కీముకు కొత్తకూటమి పంచాయితీలో 20 ఎకరాల మైనర్ ఇరిగేషన్ టాంక్ నీటిని అగ్మెంట్ చేయాల్సిన అవసరాన్ని ఎస్ఈ మంత్రికి వివరించారు. గ్రామపంచాయితీల నిర్వహణ సమీక్షలో పంచాయితీలు సేకరించుకున్న జనరల్ ఫండ్ నిధులు సిబ్బంది జీతాలకే సరిపోవనందున, వాటికి త్రాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్య నిర్వహణకు తగిన ఆదాయ వనరులు ఉండటంలేదని, అందువలన 15వ ఆర్థిక సంఘం నిధులను ఇందుకు మళ్లించడం జరిగిందని డిపిఓ భారతీ సౌజన్య మంత్రికి తెలిపారు. జిల్లాలో 10 గ్రామపంచాయితీలను మున్సిపా లిటీలలో విలీనానికి ప్రతిపాదించనందున వాటికి ఎన్నికలు జరుగలేదను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. అటవీ శాఖ సమీక్షలో జిల్లాలో 565 చకిమీ విస్తీర్ణంలో 18.68 శాతం భూభాగంలో అడవులు ఉన్నాయని, ఏలేశ్వరం మండలంలో టెరిటోరియల్ అడవులు, తాళ్లరేవు మండలంలో మడ అడవులు ఉన్నాయని, వనాల అభివృద్ధికి ఈ సంవత్సరం 9.92 కోట్లు నిధులు కేటాయింపు జారీ అయిందని డిఎఫ్ఓ ఎస్.భరణి మంత్రికి తెలిపారు. మడ అడవుల పరిరక్షణ, ఎకోటూరింజం, నగరవనాలు అభివృద్ధి, అరుదైన జీవజాతుల

- 2లో

## సీఎంగా బాధ్యతలు చేపట్టాక రేపు తొలిసారి ఢిల్లీకి చంద్రబాబు

**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రేపు (బుధవారం) దేశ రాజధాని ఢిల్లీ వెళ్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి హస్తినకు వెళ్తుండడంతో చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. రేపు సాయంత్రం 5 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం వెళ్లారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నాయకులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నట్టుగా తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద చంద్రబాబు ప్రస్తావించనున్నారు. కాగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రంలో పాలనను గాడిలో పెట్టడంపై సీఎం చంద్రబాబు పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. గత ప్రభుత్వ పాలన వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర పురోగతి కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న అన్ని అంశాలపై ఫోకస్ చేస్తున్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీతో జనసేన పార్టీ పార్లమెంట్ సభ్యులు సమావేశం

● రాష్ట్ర అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులకు సహకరించాలని వినతి



**న్యూ ఢిల్లీ,జూలై 2 (వార్తాప్రభ) :** భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని జనసేన పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్లోని ప్రధాని కార్యాలయంలో సోమవారం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ సహాయసహకారాలు ఆంధ్రప్రదేశ్ కు ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు, రాష్ట్ర విభజన అంశాలు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్లు అంశాలను నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లారు. కాకినాడ పార్లమెంట్ పరిధిలో టూరిజం అభివృద్ధికీ, జాతీయ విద్యాసంస్థ నెలకొల్పడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ రికవరీ యాక్ట్‌తో 'వైకాపా' అక్రమార్జనను రాబట్టాలి : చంద్రబాబుకు యనమల లేఖ



**అమరావతి,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెదెపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తన పరిశీలనలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వైకాపా నేతల అక్రమార్జనను రెవెన్యూ రికవరీ యాక్ట్ (ఆర్ఆర్ యాక్ట్) లేదా ప్రత్యేకమైన చట్టంతో రాబట్టాలని సూచించారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఆర్థిక నష్టాన్ని అధిగమించేందుకు ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన పురోగతి చర్యలు అభినందనీయమని యనమల కొనియాడారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో కొత్త ప్రభుత్వానికి 15 అంశాలను ఆయన సూచించారు. ఎన్నికల మ్యానిఫెస్టో అమలుకు తోడ్పాటు ఇవ్వటంతోపాటు రాష్ట్ర ఖజానా, ఆర్థిక ఆరోగ్యాన్ని ఈ సూచనలు మెరుగుపరుస్తాయని యనమల అభిప్రాయపడ్డారు.

**సీఎఫ్ఎంఎస్ ద్వారానే బిల్లుల చెల్లింపులు చేయాలి :** పన్ను ఆదాయాలను క్రమబద్ధీకరించడం, సహేతుకమైన స్థిర రుణాలు, ఇప్పుడు ఉన్నదాని కంటే ఎక్కువ గ్రాంట్-ఇన్-ఎయిడ్ తదితర అంశాలపై కేంద్రాన్ని అభ్యర్థించాలని యనమల సిఫార్సు చేశారు. వేస్ అండ్ మీన్స్, ఓడీని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఆదాయ వ్యయాల తగ్గించుకోవాలని, సంక్షేమ పథకాలకు అర్హులే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. మూలధన వ్యయంలో లీకేజీలను అరికట్టాలని, ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక గమ్యస్థానంగా మార్చాలని యనమల తన లేఖలో పేర్కొన్నారు. సమృద్ధిగా ఆదాయాన్ని అందించే సహజ వనరులను రక్షించాలని కోరారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టంలో ఉన్న ఆర్థిక క్రమశిక్షణ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించడం ద్వారా లోటు ప్రస్తుతం నియంత్రించి.. రాబోయే సంవత్సరాల్లో తగ్గించాలని సూచించారు. బిల్లుల చెల్లింపులు సీఎఫ్ఎంఎస్ ద్వారా మాత్రమే చేయాలన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పురోగతి, శ్రేయస్సు కోసం అనుకూల వాతావరణాన్ని వేగవంతం చేసేందుకు ప్రబలంగా ఉన్న అవినీతిని నిర్మూలించాలని పేర్కొన్నారు. చంద్రబాబు దార్శనిక నాయకత్వం, సుపరిపాలన పట్ల నిబద్ధతతో రాష్ట్రం సుస్థిర ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని యనమల ఆకాంక్షించారు.

## వార్తాప్రభ - పంచాంగం

**బుధవారము 3-7-2024**

1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**బుధవారము, జూలై 3, 2024**

రాహుకాలం - 12:21 నుండి 13:59 వరకు
యమగండం - 07:25 నుండి 09:03 వరకు
అమృత ఘడియలు - 01:00, జూలై 04 నుండి 02:33, జూలై 04 వరకు
దుర్ముహూర్తం - 11:42 నుండి 12:34 వరకు
తిథి - ద్వాదశి 07:11 వరకు
నక్షత్రం - రోహిణి 04:07 వరకు




వార్తాప్రభ
తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఎన్నో పోరాటాల తర్వాత తమ సమస్యల నుంచి విముక్తి పొందుతారు. ఈరోజు మీకు అనేక రంగాల్లో అదృష్టం క్రమంగా పెరుగుతుంది. ఈరోజు ఆర్థిక సమస్యల నుండి ఉపశమనం పొందుతారు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంలో ఏదైనా శుభకార్యానికి సంబంధించి ఇంటి పెద్దలను సంప్రదించొచ్చు. ఈరోజు సాయంత్రం మీ ఇంటికి అతిథి రావొచ్చు. ఇది మీ మనస్సులో ఆనందాన్ని కలిగిస్తుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వ్యాపారం ఊపందుకుంటుంది. దీంతో మీకు అనేక లాభాలొస్తాయి. మీరు ఆర్థిక స్థితిని మరింత బలపరచుకుంటారు.

**కర్కాటక రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు సోదరులు, సోదరీమణుల గురించి ఆందోళన చెందుతారు. కాబట్టి వారి పట్ల పూర్తి శ్రద్ధ వహించాలి. ఈరోజు మీరు నివాసం ఉన్న చోటు మార్చే ఆలోచన ఉంటే, కచ్చితంగా వేరే ప్రాంతానికి వెళ్లండి.

**సింహ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు సోమరితనాన్ని విడిచిపెట్టాలి. అప్పుడే మీరు ఉద్యోగం, వ్యాపారంలో కొనసాగుతున్న పనిని పూర్తి చేయగలరు. మీరు చేసే పనిపై దృష్టి పెట్టగలరు. ఈరోజు మీ వ్యాపారం గురించి ప్రత్యేకంగా ఆందోళన చెందుతారు.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సరదాగా గడుపుతారు. మీరు మీ పనులను పూర్తి ఉత్సాహంతో చేస్తారు. అయితే కొంతకాలం తర్వాత మీకు అద్భుతమైన ఒప్పందాలు లభిస్తాయి. ఇది మీకు మానసిక స్థితిని కలిగిస్తుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక, రాజకీయ రంగాల్లో కొందరు ప్రత్యర్థులను ఎదుర్కోవాల్సి రావొచ్చు. మీ ధైర్యం, తెలివితేటలతో ఈ వ్యక్తులను ఓడించడంలో విజయం సాధిస్తారు. అయితే మీ బలహీనతలను, దుర్గుణాలను వదులుకోవాల్సి ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వ్యాపారంలో ఒత్తిడి పెరుగుతుంది. ఇలాంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే మీరు సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈరోజు కొత్త ప్రణాళిక క్షీణిస్తున్న వాతావరణంలో విజయవంతమవుతుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా చాలా కష్టంగా ఉంటుంది. కాబట్టి మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. మీ రోజువారీ పనిలో అజాగ్రత్తగా ఉండకండి. వ్యాపారంలో పురోగతితో మీ విశ్వాసం గరిష్ట స్థాయికి చేరుకుంటుంది.

**మకర రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారిలో వ్యాపారం చేసే వారికి ఈరోజు మంచి లాభాలొస్తాయి. ఈరోజంతా మీకు శుభవార్తలు వినిపిస్తాయి. స్నేహితులతో సరదాగా గడుపుతారు. అయితే మీరు అనవసరమైన తగాదాలకు దూరంగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆధ్యాత్మిక రంగాల్లో ఆసక్తిని పెంచుకుంటారు. మీ ప్రయాణం, మంగళోత్సవాల్లో సహకారం కనిపిస్తుంది. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా మీ నక్షత్ర బలం పెరుగుతుంది.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తల్లిదండ్రుల సేవలో ఎక్కువ సమయం గడపాలి. ఈరోజు మీరు అనేక రంగాల్లో ప్రగతి సాధిస్తారు. విద్యార్థులకు విద్యపై ఆసక్తి పెరుగుతుంది. మీరు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.


CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625



సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com



ప్రొ॥జి.రాంబాబు
సెల్ 9912286668
9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలసిచినమరియు
మీ జీవిత భద్రత కొసం లైఫ్/హెల్త్ ఇన్సూరెన్స్, కొరకు సంప్రదించండి



ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలిగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టెంబర్స్, సిమెంట్ ప్రీమియర్, వాల్ పుట్టీ, వార్నిష్, పెయిం, అల్యుమినియం పెయింట్స్, కెమెకల్ గ్రే ఎన్‌సీ థిన్నర్, బీరువా ఫర్నీచర్‌కు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పాటర్ టెక్స్‌తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్‌లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.


## విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**కాకినాడ,జూలై 2 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని కాకినాడ బార్ అసోసియేషన్ వద్ద కాకినాడ బార్ అసోసియేషన్, ఆలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. దీనిలో భాగంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిస్కరించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్ష కార్యదర్శులు ముత్తంటి విశ్వేశ్వరావు , చెక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు సామాన్య ప్రజలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఈ చట్టాలు రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని కోరారు. అవసరమైతే సెక్షన్లు అమెండ్మెంట్ చేసుకుంటే బాగుంటుందని తెలిపారు.


SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRORS
cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047


## బెరాక స్వస్థత శాలలో ఘనంగా రొట్టెల పండుగ



**కాకినాడ రూరల్,జూలై 2 (వార్తాప్రభ) :** ఏపీత్రయం గ్రామంలో బెరాక స్వస్థతశాల వ్యవస్థాపన అధ్యక్షుడు రెవ.బి.దివాకర్ ఆధ్వర్యంలో రొట్టెల పండగ ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షుడు దివాకర్ కుమారుడు పాస్టర్ బి. విజయకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రాధాన్యత స్కూలు పిల్లలు అంటే స్వస్థశాలలో ఉన్న పిల్లలు కాకుండా బయట నుంచి వచ్చిన స్కూల్ పిల్లలందరికీ పుస్తకాలు పెన్నులు అందించడం జరిగిందని తర్వాతగా కొంత మంది సేవకులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అదేవిధంగా స్వస్థతశాలల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రేమ విందు ఏర్పాటు చేసారు. రొట్టెల పండుగ సందర్భంగా ఆరాధనలో పాల్గొన్న విశ్వాసులకు,రోగులకు అలాగే పిల్లలు లేని తల్లులకు అందరికీ కూడా ఈరొట్టె ద్వారా వాళ్లలో మేలు జరుగుతుందని విశ్వాసముతో ఎక్కువ సంఖ్యలో ఈ రొట్టెల పండగలో పాల్గొన్న భక్తుల కోసం వ్యవస్థాక అధ్యక్షుడు రెవ.బి.దివాకర్ స్వస్థత ప్రార్థన చేసి ఆశీర్వదించారు.


### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, గవర్నర్ పేట, చెరుకుపల్లి వారి వీధి, పద్మావతి ఆర్కేడ్, ఫ్లాట్ నెం.జి-2, డోర్ నెం. 29-5-55రు కాపురస్తులు కొండవీటి వెంకటశేషారావు గారి కుమారుడు కొండవీటి మణికంఠ నారాయణస్వామి అను నేను సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ ఏరియాలో గల బస్టాప్ నందు ది.21-06-2024వ తేదీన నా ఒరిజినల్ పాస్‌పోర్టు విజయవాడలో జారీచేసిన నెం.S9520239, జారిపడిపోయినది. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పానుపోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాస్‌పోర్టు దొరికినచో నాకు తెలియపరచిన యెడల తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
సెల్ నెం. 9912438876


## తెలంగాణ నంది జాతీయ పురస్కారం అందుకున్న డాక్టర్ కొల్లూరి చిన్నా

● ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యుల్లో ఒకే ఒక్కడు డా॥కొల్లూరి






**పెడన,జూలై 2 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) నంది పురస్కారం జాతీయ అవార్డు ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన 100 ప్రపంచ రికార్డులు పొందిన ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డా. కె రంజిత్ కుమార్ జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకొని పేద ప్రజలకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి వారి సేవకు గల అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్ చిక్కడపల్లి నల్లకుంట త్యాగరాయ గానసభ ఆడిటోరియం నందు నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కె రంజిత్ కుమార్ అవార్డు సెలెక్ట్ కమిటీ చైర్మన్ డా. ఆకుమళ్ళ నాని సభాధ్యక్షులు డా. చల్లా రాజశేఖర్ రెడ్డి గౌరవ అతిథి డా. ఎన్ .బిక్కునాథ్ నాయక్ ఆత్మీయ అతిథి శ్రీమతి సంధ్యా జానక్ ఆత్మీయ అతిథి శ్రీ వేణు శ్రవణ్ తదితరులు దుశ్యాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు నంది పురస్కారం జాతీయ అవార్డు ను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ నుండి నంది అవార్డు అందుకున్న వారిలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఒకే ఒక్కడు డా. కొల్లూరి చిన్నా ను ఆల్ ఇండియా సేవాదళ్ వ్యవస్థాపకులు డా. ఆకుమళ్ళ నాని అభినందించారు. గత నాలుగు దశాబ్దాలు పైబడి పెడన పట్టణ, పరిసర ప్రాంత పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వివిధ రకాల వ్యాధులకు లక్షలాది రూపాయలు మందులను ఉచితంగా అందజేశారు. 1990 సంవత్సరంలో ఉచిత వరిబీజం ఆపరేషన్ క్యాంపు నిర్వహించి 20 మంది పేదలకు ఆపరేషన్లు చేయించి పూర్తిగా తగ్గేవరకు ఉచితంగా మందులను అందజేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లా పెడన లో నిర్వహించి ఒక రికార్డు సృష్టించారు అని నిర్వాహకులు డా. కొల్లూరిని ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్యవైశ్య ప్రముఖులు శ్రీకాకొలపు సుబ్బారావు యశ్వంత్ చెక్కా సీతారామాంజనేయులు శ్రీమతి భారతి శ్రీమతి మణి కొల్లూరి నాగరాజు తదితరులు నంది జాతీయ పురస్కార అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నాను అభినందించారు.

## నిస్వార్థ సేవకులు వైద్యులు



**కాకినాడ,జూలై 2 (వార్తాప్రభ) :** కనిపించే దేవుళ్ళు నిస్వార్థ సేవలు అందిస్తున్న మానవ దైవాలకు డాక్టర్స్ డే సందర్భంగా పది మంది డాక్టర్స్ కు కాకినాడ రెయిన్ బో చిల్డ్రన్ హోమ్ వద్ద సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని హోప్ ఫర్ చేంజ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మి నాగేంద్ర పేర్కొన్నారు. అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ రెయిన్ బో ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బాలా త్రిపురసుందరి అధ్యక్షత డాక్టర్స్ డే ను పురస్కరించుకుని ప్రముఖ వైద్య నిపుణులు సిటీ హాస్పిటల్ ఎండి డా.చిన్నబాబు,వంశీ చెస్టు హాస్పిటల్ ఎండి డా.గోపీనాథ్ , జెజె డెంటల్ క్లినిక్ ఎండిఎస్ డా.రఘురామ్, జెజె డెంటల్ క్లినిక్ బిడిఎస్ డా.శ్రావ్య పద్మావతి డెంటల్ క్లినిక్ డాక్టర్ పద్మావతి,హాసిని డెంటల్ క్లినిక్ డా.తన్మయి, క్రితి ఇఎన్ టి హాస్పిటల్ డా.లక్ష్మణ్ ప్రసాద్,అశ్విని హాస్పిటల్ డా.చప్పిడి వేంకటేశ్వర రావు, డా.వనుం శ్రీనివాసరరావును గౌరవిస్తూ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.చప్పిడి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ రెయిన్ బో క్లబ్ సేవలు అభినందనీయమని, ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేసి అందులో తమని భాగస్వామ్యం చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.వైద్య వృత్తికి న్యాయం చేపడతూ, మరింత బాధ్యతగా ప్రజలకు సేవ చేస్తూ ముందుకు సాగుతానని తెలిపారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాణాలు నిలిపే వైద్యులు దేవుడుతో సమానమని అలాంటి డాక్టర్స్ ను ఈరోజు ఈ విధంగా గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. డా.తన్మయి,డా. పద్మావతి,డా.లక్ష్మణ్ ప్రసాద్ డా.గోపీనాథ్, డా.చిన్నబాబు, డా.రఘురామ్, డా.శ్రావ్య తమ ఆనందాన్ని వ్యక్త పరిచారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన రెయిన్ బో క్లబ్ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ వనుం శ్రీనివాసరావు,ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డా.అలై చప్పిడి వేంకటేశ్వర రావు, గవర్నర్ ఏరియా రిప్రజెంటేటివ్ అలై సతీష్ , రీజనల్ చైర్ పర్సన్ అలై దుర్గా సుభద్ర, జోన్ చైర్మన్ అలై లక్ష్మి నాగేంద్ర, ప్రెసిడెంట్ అలై బాలా త్రిపుర సుందరి, జాయింట్ సెక్రెటరీ దుర్గాదేవి, క్లబ్ వీఆర్వో మణి, క్లబ్ సభ్యులు సత్య కుమారి,చిన్న మాతరాజు,ఈశ్వర్,కుమార్, దీపిక,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీ.జి సెట్-2024లో అత్యుత్తమ ర్యాంకులతో ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ప్రభంజనం



**కాకినాడ,జూలై 2 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పీ.జి ప్రవేశ పరీక్ష - 2024 లో వివిధ సబ్జెక్టుల్లో పదిలోపు 13 ర్యాంకులు సాధించి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలియజేసారు. ఏపి పీ.జి సెట్ లో ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పరీక్షలో గణిత శాస్త్ర విభాగంలో 2,4,6,7,9,9 ర్యాంకులతో పాటు వందలోపు 10 ర్యాంకులు సాధించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో 2,6,8,10 ర్యాంకులతో పాటు వందలోపు 17 ర్యాంకులు సాధించారు. గణాంక శాస్త్ర విభాగంలో 4,5 ర్యాంకులతోపాటు వందలోపు 17 ర్యాంకులు సాధించారు. ఎలక్ట్రానిక్స్ విభాగంలో 2 వ ర్యాంకుతోపాటు వంద లోపు 14 ర్యాంకులు సాధించారు. జీవ శాస్త్ర విభాగంలో 19 వ ర్యాంకు, బౌతిక శాస్త్ర విభాగంలో వంద లోపు 5 ర్యాంకులు సాధించారు. సైకాలజీ విభాగంలో 41 వ ర్యాంకు , రసాయన శాస్త్ర విభాగంలో వంద లోపు 7 ర్యాంకులను, ఇంగ్లీష్ విభాగంలో వందలోపు మూడు ర్యాంకులను, ఆదిత్య విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా. ఎన్. శేషారెడ్డి టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను ,ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డా. బి.ఇ.వి.ఎల్. నాయుడు ర్యాంకర్లను అభినందించి మాట్లాడుతూ క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధించడమే కాకుండా, ఏపీ పీజి ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారని అన్నారు. గణిత శాస్త్రంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన ఎం లక్ష్మి తేజస్విని, కంప్యూటర్ సైన్స్ విభాగంలో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన కేదారి శ్రీ సాయి వినయ్ ను, టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆదిత్య డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా. ఎన్. సుగుణా రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి ఎన్ మూర్తి, శాఖధిపతులు వి ఎస్ ఎన్ కుమార్, సంతోష్ భాష్యం, యు. మల్లికార్జున రావు, జీ విజయలక్ష్మి తదితర శాఖాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తాము..

(మొదటి పేజీ తరువాయి)

పరిరక్షణ కు చేపట్టిన చర్యలను వివరించారు. వనాలు, జీవజాతుల పరిక్షణలో స్థానిక ప్రజలను భాగస్వాములను చేయాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. అలాగే పర్యావరణంపై ప్రభావం లేకుంకడా హోప్ ఐలాండ్ ను ఎకో-టూరిస్ట్ ఆకర్షణగా అభివృద్ధికి ప్రతిపాదించాలన్నారు. శాస్త్ర సాంకేతిక శాఖ సమీక్షలో రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాన్ని త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎపి స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిస్ మెంబర్ సెక్రటరీ డా.వై.అపర్ణను ఉపముఖ్యమంత్రి కోరారు. గ్రామీణ విద్యార్థులలో సైంటిఫిక్ టెంపర్ ను ప్రోత్సహించాలే ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దాలన్నారు. అలాగే నన్నయ యూనివర్సిటీ పరిధి కళాశాలల్లో వైజ్ఞానిక జిజ్ఞాస కలిగిన విద్యార్థులను పర్యావరణ మార్పుల దుష్ప్రభావాలు, వాటి నివారణపై పరిశోధనకు ప్రోత్సహించాలని యూనివర్సిటీ ప్రతినిధి డా.విజయనిర్మలను కోరారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమీక్షలో పర్యావరణ కాలుష్య నియంత్రణలో రాష్ట్రాన్ని దేశంలో తలమానికంగా నిలపాలన్నదే తమ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సి బాధ్యత అందరిపై ఉందన్నారు. పరిశ్రమలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉన్నా, జిల్లాలో కాలుష్యకారకమైన పరిశ్రమలపై సమీక్షిస్తూ, కాలుష్య నివారణ నిబంధనలను ఉల్లఘింస్తున్న వీరభద్రా ఎక్స్ పోర్ట్స్ సంస్థపై తీసుకున్న చర్యల వివరాల నివేదిక సమర్పించాలని పిసిబి ఈఈ సందీప్ రెడ్డిని ఆదేశించారు.

## పేద ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా అధికారులు ఇస్తున్న నోటీసులు ఉపసంహరించుకోవాలి

■ బిజెపి నేత రవికుమార్ యాదవ్ డిమాండ్



**శేరిలింగంపల్లి,జూలై 2 (వార్తాప్రభ):**ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ఉంటున్న పేద ప్రజలకు అధికారులు ఇస్తున్న నోటీసులను తక్షణమే ఉపసహరించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి,బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు,సీనియర్ నాయకులు నాగుల్ గౌడ్ ఆధ్వర్యంలో నోటీసులు అందుకున్న కుటుంబాలను పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ముజఫర్ అహ్మద్ నగర్లో ఉంటున్న పేద ప్రజల ఇళ్ళకు గత నెల 27 నుండి హెచ్ఎండీఏ అధికారులు ఖాళీ చెయ్యాలని నోటీసులు అందించి భయభ్రాంతులకు గురి చేస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి రాజకీయ ప్రయోజనాల వల్ల సర్వే నెంబర్ 100, 101 లో ఎక్కడినుండో వచ్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని చూసినవారి పై ఈ చర్యకు ప్రేరేపించిన వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఎవరో చేసిన దుశ్చర్యకు ఈరోజు ఈ అమాయక బస్తీ వాసులకు శాపంగా మారిందని ఏ ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా భారతీయ జనతాపార్టీ వారి తరఫున న్యాయ పోరాటం చేస్తుందన్నారు.హెచ్ఎండీఏ కమిషనర్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అవసరమైతే హైకోర్టు, సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేసి ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకు విధంగా ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు మాన్యం, రవికాంత్,లారీ శీను,గౌతమ్, ప్రవీణ్,ప్రకాష్, వినోద్, అయ్యన్న,నాయకులు లక్ష్మణ్ ముదిరాజ్,రాజేష్ గౌడ్,గణేష్ ముదిరాజ్, రామకృష్ణ రెడ్డి, శివారెడ్డి,రాము,పవన్ యాదవ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులను సత్కరించుకోవటం అదృష్టంగా భావిస్తున్న -లయిన్ కరుణాకర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూలై 2 (వార్తాప్రభ):**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం అంతర్జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని శేరిలింగంపల్లి ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.డాక్టర్ల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వైద్య కేంద్రంలో శాలువా తో పాటు బోకే అందచేసి వైద్య వృత్తిలో చేసిన సేవలను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ నందికంది కరుణాకర్ గౌడ్ కొనియాడారు. వైద్య రంగంలో సేవలు అందచేస్తున్న వైద్యులను సన్మానించుకోవడం ఆదృష్టంగా భావిస్తున్నట్లు లయన్ కరుణాకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ ఆఫ్ శేరిలింగంపల్లి అధ్యక్షుడు ప్రసాద్,కార్యదర్శి, లక్ష్మీనారాయణగౌడ్,ట్రెజరర్ గండి చెర్ల జనర్దన్ రెడ్డి అశోక్ గౌడ్,స్వర్ణ లత తదితరులు పాల్గొన్నారు .

## కె.పి.హెచ్.బి. నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షునిగా పన్నాడి రమేష్



**కూకట్ పల్లి,జూలై 2 (వార్తాప్రభ):**కెపి హెచ్ బి రోడ్ నెంబర్ వన్ లో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం నాడు, నూతనంగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యుల ఏర్పాటు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడుగా పన్నాడి రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటిపాముల వెంకటేశ్వర్లు, ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షుడు నరసింహులు మాజీ అధ్యక్షులు,ఈ సందర్భంగా నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులను పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు స్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, చంద్రమౌళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు

**కామారెడ్డి,జులై 02. (వార్తాప్రభ):** కామారెడ్డి జిల్లా కేంద్రం 6 వ మున్సిపాలిటీ పరిధిలో సరంపల్లిలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించి లింగంపేట మండలం పోల్కంపేట పాఠశాలకు పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులు దేవేందర్ సింగ్ కు సరంపల్లి 6 వ వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవి కుమార్ ఘనంగా శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రేస్ నాయకులు ఆకుల భాస్కర్, మోడేగమ నర్సింలు, నిట్టూ చిన్న గంగాధర్ రావు, శ్రీనివాస్, బక్కనగరి చిన్న రాజు, ముల్క రాజు, పేరక శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొని ఘనంగా సన్మానించారు.



# బాల్యాన్ని వెట్టి నుంచి విడిపించేందుకు 'ఆపరేషన్ ముస్కాన్ 10'!!

■ తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ (దర్పన్) సాఫ్ట్ వేర్ ■ బాలలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు ■ "ఆపరేషన్ ముస్కాన్ ఎక్స్"పై కన్వర్జెన్స్ మీటింగ్ ■ ఎం. శ్రీనివాస్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ రామగుండం: జులై 2 (వార్తాప్రభ ప్రతినిధి)** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-10 నిర్వహణపై రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీనివాస్ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహిస్తాయని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగిస్తామని, తప్పిపోయిన పిల్లలను గుర్తించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ (దర్పన్) సాఫ్ట్ వేర్ వినియోగిస్తామని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్హోమ్కు తరలించనున్నట్లు సిపి తెలిపారు. బాధితుల్లో ఎవరైనా అనాథలైతే, వారిని చైల్డ్ కేర్ హోమ్లో ఉంచుతారు. అవసరమైన ప్రక్రియను పోలీసు శాఖ పూర్తి చేస్తుంది అని జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని కోరారు. పిల్లలతో బలవంతంగా భిక్షాటన, వెట్టి చాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పలువురు పోలీస్ ఉన్నత అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ 10 అధికారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల లక్ష్యం లక్ష కావాలి!!

■ గోదావరిఖని ఆర్టీసీ బస్టాండులో "లక్షే లక్ష్యం" కార్యక్రమం ■ ప్రయాణికులకు వివరాలను ఆటపాట రూపంలో తెలిపిన కళాకారులు ■ ప్రయాణికులను ఆర్టీసీ వైపు ఆకర్షించి... ప్రతి స్టేజిలో పిలిచి ఎక్కించుకోవాలి ■ ఎం.నాగభూషణం, గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 2 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆర్టీసీ ఉద్యోగుల లక్ష్యం లక్ష కావాలి అని పిలుపునిచ్చారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం. ఈ మేరకు మంగళవారం లక్షే లక్ష్యం అనే కార్యక్రమం పేరిట కళాకారులచే గోదావరిఖని బస్టాండ్ ప్రాంగణంలో ఆటపాట ద్వారా కార్యక్రమ ఉద్దేశ్యాన్ని వివరాలను వెల్లడించారు డీఎం. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.... డిపో ఆదాయం పెంచే విధంగా లక్షే లక్ష్యం పేరిట ఏడాది పాటు ఛాలెంజ్ కార్యక్రమం కొనసాగనున్నట్లు తెలిపారు. ప్రయాణికులను ఆర్టీసీ వైపు ఆకర్షించి... ప్రతి స్టేజిలో పిలిచి ఎక్కించుకోవాలి అని సూచించారు. అదనపు ట్రిప్పులు నడుపుతామని ప్రయాణికులను పిలిచి మరి ఎక్కించుకుంటామని తద్వారా డిపో ఆదాయం పెంచుతామని తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం లో బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుంది - మాజి మంత్రి సముద్రాల వేణుగోపాల చారి



**కుత్బుల్లాపూర్ జూలై 2 (వార్తాప్రభ)** : ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందని కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ నాయకులు సముద్రాల వేణుగోపాలచారి పేర్కొన్నారు. సూరారం కాలనీలో పుస్తకావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఆయన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ నివాసంలో సంఘ సభ్యులతో సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ నియామకం, లబ్ధిదారులకు నిధుల మంజూరు విషయమై చర్చించారు. ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ నియమించి లబ్ధిదారులకు బకాయిలు చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా ముఖ్యమంత్రితో ఈ విషయమై చర్చించడం జరిగిందని. త్వరలోనే నిధులు మంజూరు అవుతాయని హామీ ఇచ్చారు. అనంతరం సంఘ అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, సలహాదారుడు సర్వేపల్లి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, హరి రాఘవేంద్ర, శ్రీధరాచార్యులు సముద్రాల వేణుగోపాల చారిని శాలువాతో సత్కరించారు.

## ఎమ్మెల్యే చేతులమీదుగా హనుమత్ ప్రత్యంగిరా కృత్యాతంత్రం పుస్తక ఆవిష్కరణ

■ ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజి మంత్రి సముద్రాల వేణుగోపాల చారి




**కుత్బుల్లాపూర్ జూలై 2 (వార్తాప్రభ)** : సూరారం కాలని శ్రీ సంతోష్ నగర్ లోని శ్రీ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠంలో మంగళవారం శ్రీ నిఖిలేశ్వరానంద స్వామిజి (డా. నారాయణ దత్త శ్రీమాల్) స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా పూజ్య గురుదేవులు కీ. శే. శ్రీ స్వామి మధుసూదన సరస్వతి వారి కలం రచనలు శ్రీ నిఖిల తంత్రాలులో బాగంగా శ్రీ గురుదేవుల అనుగ్రహ ఆశీస్సులతో సుబ్రహ్మణ్యం స్వామి చే నూతనంగా రచించబడిన శ్రీ హనుమత్ ప్రత్యంగిరా కృత్యాతంత్రం పుస్తకాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద, మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఉదయం మూడు గంటల నుండి పీఠం లో అభిషేక అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠం చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను అభినందిస్తూ పీఠం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజి మంత్రి సముద్రాల వేణుగోపాల చారి మాట్లాడుతూ నిఖిల సాయి మైత్రేయ మధుసూదన సరస్వతి పీఠం చేపడుతున్న పలు కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ రాక్షస సంహారం చేయడానికి ఆదిపరాశక్తి అవతారాలే ప్రత్యంగిరా అవతారాలని, ఇందులో భాగంగా హనుమత్ ప్రత్యంగిరా కృత్యాతంత్రం పుస్తక ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని అన్నారు. పుస్తక రచయిత సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ ఈ ముప్పై సంవత్సరాల గురు పరంపరలో ఇది అరువై ఆరవ పుస్తకం ముద్రించడం తన అదృష్టమని, నర్సాపూర్ సమీపంలో పీఠం నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ముఖ్య సలహాదారుడు రమేష్ సర్వేపల్లి, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, మాలతి శ్రీనివాస్, సూర్య సుందరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మండలం లో ప్రజా సమస్యలను పరిష్కారం చేస్తా శాసనసభ్యులు కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాత నగర్, మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలోప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి ప్రజలు వారి సమస్యలను విన్నవించుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కమ్యూనిస్టు పార్టీ నేనని అందుకే అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తున్నానని వారు అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,కాసాని ఐలయ్య, తాసిల్దార్ ఎమ్మార్వో శిరీష, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి ఎంపీపీ భూక్యా పద్మ ఎంపీటీసీలు ప్రజలు పాల్గొన్నారు

## రామయ్య, శివయ్య గోపురాలకు భక్తుని భారీ విరాళం!!

■ 10 లక్షల రూపాయలు ఆలయ అధికారి, పూజారికి అందజేసిన ఎన్ఆర్ఐ



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 2 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం, శివాలయం రామయ్య, శివయ్య గోపురాలకు భక్తుడు భారీ విరాళం అందించారు. మంగళవారం రామాలయంలో.... కుక్కల గూడూరు ప్రాంతానికి చెందిన అమెరికా నివాసి పోతరాజుల రాధా కిషన్, అంబికా దేవి దంపతులు రాజ గోపురాల నిర్మాణం కోసం పది లక్షల రూపాయల చెక్కును ఆలయ ఎండోమెంట్ అధికారి ముద్దసాని శంకరయ్య, ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు, అర్చకులు శశిధరాచార్యులు, చంద్రశేఖర శర్మకు అందించారు.

## ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా

■ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 2 (వార్తాప్రభ):**చందనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సి సి రోడ్డు నిర్మాణ పనులను చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చందనగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చందనగర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.సిసి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## మొక్కలు నాటి ఫలాలను భావితరాలకు అందిద్దాం!!

■ కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మిద్దాం
■ వర్షాకాలంలో బాలింతలు పసిపాపలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి ■ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్, సింగరేణీ ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 2 (వార్తాప్రభ ప్రతినిధి)**మొక్కలు నాటి ఫలాలను భావితరాలకు అందిద్దాం అని పిలుపునిచ్చారు సింగరేణి ఏరియా ఆసుపత్రి డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్. ఈ మేరకు మంగళవారం ఏరియా ఆసుపత్రిలో డిశ్చార్జ్ అయిన బాలింతలకు పండ్ల మొక్కలను అందజేసి పలు సూచనలను చేశారు డిప్యూటీ సీఎంఓ. మొక్కలను నాటి వాటిని సంరక్షించడం ద్వారానే కాలుష్య రహిత పర్యావరణాన్ని నిర్మించడానికి మార్గం సుగమం అవుతుంది అని తెలిపారు. చంటి పాపలను ఎలా సంరక్షిస్తూ పెంచి పెద్ద చేస్తాము అలాగే మొక్కలను సైతం పెంచి పెద్ద చేసి భావితరాలకు వాటి ఫలాలను అందించాలి అని తెలిపారు. వర్షాకాలంలో బాలింతలు పసిపాపలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంబిక, ఇందిర, మాధవి సుమన్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## కేసీఆర్ జగన్ ల మీద ఎందుకు సానుభూతి లేదు ?

ఇది చాలా చిన్న ప్రశ్నగా అనిపించే పెద్ద ప్రశ్న. జవాబు చెప్పడం చాలా కష్టం. కానీ అదే సమయంలో సులువు. ఇది ఆయా పార్టీలను అభిమానించే వారికి తెలుసు. అలాగే ఆయా పార్టీల తీరు తెన్నులను అధినేతల పోకడలను చూస్తున్న వారికి కూడా తెలుసు. కానీ జవాబు తెలిసినా అధినేతలకు చెప్పే వారు లేరా లేరా వారికి కూడా తెలుసు అని మౌనం వహిస్తున్నారా అన్నదే అసలు చర్చ. ఇదిలా ఉంటే ఏపీలో జగన్ దారుణంగా ఓటమి పాలు అయ్యారు. తెలంగాణలో కేసీఆర్ ఆరు నెలల క్రితం అసెంబ్లీలో ఓటమి ఎదుర్కొన్నారు. తాజాగా ఎంపీ ఎన్నికల్లో జీరో నంబర్ కి పడిపోయారు. మరి ఈ ఇద్దరు నేతలూ సామాన్యులు కాదు. ఒకనాడు కాలానికి ఎదురొడ్డి నిలిచిన నేతలు. ఇపుడు పరాజితులు. ముందుగా కేసీఆర్ గురించి తీసుకుంటే తెలంగాణా రాష్ట్రం అన్న కలను నెరవేర్చారు. అది రాదు అనుకున్న వేళ దాన్ని తెచ్చి తానేంటో చూపించారు. సకల జనుల సమ్మెని చేయించి అందరినీ తన వైపునకు తిప్పుకుని తెలంగాణ అంటే కేసీఆర్ అన్నట్లుగా మారారు. దాంతో తప్పనిసరి పరిస్థితులలో సోనియాగాంధీ తెలంగాణాను రాష్ట్రంగా ప్రకటించాల్సి వచ్చింది. అలా జాతీయ స్థాయిలో కేంద్రాన్ని కదలించి మరీ తెలంగాణాను కేసీఆర్ తీసుకుని వచ్చారు. తెలంగాణా ఉద్యమంలో అన్ని సంఘాల మద్దతు కేసీఆర్ కి లభించింది. అలా అందరి వాడుగా ఆయన ముందు వరసలో ఉన్నారు. కీర్తించబడ్డారు. అదే ఊపులో 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బొటా బొటీ మెజారిటీతో గెలిచి తెలంగాణాకు మొదటి సీఎం గా కేసీఆర్ రికార్డు సృష్టించారు. ఆనాడు అర్బన్ లో గెలవకున్నా రూరల్ సెక్టార్ లో గెలిచి కేసీఆర్ అధికారాన్ని సొంతం చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చిన తరువాత తనదైన ముద్రతో పాలన చేశారు కేసీఆర్. అసలు తెలంగాణాలో ప్రతిపక్షాలు అన్నవి లేకుండా చేశారు. తనకు తిరుగులేనట్లుగా సీఎం పదవిని కేసీఆర్ అనుభవించారు. ఇక 2018లో జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కేసీఆర్ కు చంద్రబాబు పోటీ చేయడం బాగా కలసివచ్చింది అని చెప్పాలి. అంతే కాదు కాంగ్రెస్ తో టీడీపీ పొత్తు పెట్టుకున్న తరువాత కేసీఆర్ కి సరైన ఆయుధం దొరికింది. దాంతో మళ్లీ తెలంగాణాను కాంగ్రెస్ పార్టీ ఆంధ్రాలో కలుపుతోందని కేసీఆర్ ఆనాడు ఎన్నికల స్లోగన్ అందుకున్నారు. అది భావోద్వేగాలను తెలంగాణాలో రేపింది. దాంతో కేసీఆర్ ఆ ఎన్నికల్లో బంపర్ మెజారిటీని సాధించి రెండోసారి కూడా సీఎం అయిపోయారు. అయితే పదేళ్ల పాలన తరువాత 2023లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ ఆయన పార్టీ బొక్కా బోర్లా పడ్డారు. కేవలం 37 శాతం ఓటల్తఒ 39 మంది ఎమ్మెల్యేలు మాత్రమే బీఆర్ఎస్ తరఫున గెలిచారు. అదే పరాభవం అనుకుంటే 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అయితే ఒక్క ఎంపీ సీటూ బీఆర్ఎస్ కి దక్కలేదు. ఇక బీఆర్ఎస్ కి ఓటు షేర్ కేవలం 17 శాతమే లభించింది. అంటే ఆరు నెలల తేడాతో 20 శాతం ఓటింగ్ పోయింది అన్న మాట. ఇంత జరిగిన తరువాత కూడా కేసీఆర్ మీద కానీ కేటీఆర్ బీఆర్ఎస్ మీద కానీ ఎందుకు ఎందుకు సానుభూతి లేదు అంటే కేసీఆర్ ఫార్మ్ హౌజ్ కే పరిమితం కావడం ఆయన ప్రజలతో మమేకం కాకపోవడం అన్న విమర్శలు ఉన్నాయి. ఇక గద్దర్ వంటి ప్రజా గాయకులను దూరం పెట్టడం కోదండరాం లాంటి ప్రజా నాయకులను దూరం చేసుకోవడం ఇలా తెలంగాణా ఉద్యమంలో తన వెంట ఉన్న వారిని అందరినీ దూరం పెట్టి పూర్తిగా కుటుంబ పాలన చేశారు అన్న చెడ్డ పేరు తెచ్చుకున్నారు. తండ్రీ కొడుకులే బీఆర్ఎస్ అంటే అన్న అర్థం వచ్చేలా ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాగే కూతురు, మేనల్లుడు మొత్తం కేసీఆర్ ఫ్యామిలీగానే పాలన సాగిపోయింది అన్న కామెంట్స్ వచ్చిపడ్డాయి. అదే సమయంలో ప్రజల దగ్గరకు పార్టీని తీసుకుని వెళ్ళి కేసీఆర్ పాలన మీద ఉద్యమించిన రేవన్ రెడ్డి కష్టానికి తగిన ఫలం లభించింది. కాంగ్రెస్ కి 40 శాతం ఓటు షేర్ తో 64 సీట్లు గెలించింది. ఇక రేవంత్ రెడ్డి గెలిచిన తరువాత వివిధ శాఖలను సంబంధించి శ్వేత పత్రాలను ప్రతీ రోజూ రిలీజ్ చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలన తీరుని ప్రజల సాక్షింగా ఆయన సాధికారికంగా ఎండగట్టారు. దాంతో కేసీఆర్ పదేళ్ల పాలనలో ఏమి చేశారో ప్రజలకు పూర్తిగా అర్థం అయింది అంటున్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే వైఎస్ జగన్ వైఎస్సార్ మరణానంతరం వెలుగులోకి వచ్చారు ఓదార్పు యాత్రకు సోనియా గాంధీ అనుమతి ఇవ్వలేదని సొంతంగా పార్టీ పెట్టి జైలుకు కూడా వెళ్లారు. అలా అక్రమ ఆస్తుల కేసులో పదహారు నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. దాంతో 2014 ఎన్నికల్లో 67 అసెంబ్లీ సీట్లు వైసీపీకి సాధించి పెట్టి అధికారానికి చాలా దగ్గరగా వచ్చారు. ఇక 2019 ఎన్నికల ముందు రెండేళ్ళ పాటు పాదయాత్ర చేసి జనంతో పాటే అన్నట్లుగా తిరిగారు. అలా 50 శాతం ఓటు షేర్ తో 151 సీట్లతో భారీ ఎత్తున ప్రజాదరణను చూరగొని అధికారంలోకి వచ్చారు జగన్. ఇలా చూస్తే గిర్రున అయిదేళ్ళ కాలం తిరిగేసరికి 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీతో పాటుగా జగన్ బొక్కబోర్లా పడ్డారు. చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా కేవలం 11 ఎమ్మెల్యే సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక అధికారంలోకి జగన్ వచ్చాక ప్రజలము మెప్పించేలా పాలన చేయకుండా అప్పులు చేసి బటన్ నొక్కుతూ సంక్షేమం అంటూ ముందుకు పోయారు. ఎవరి సలహాలు అసలు వినకుండా జగన్ సొంత నిర్ణయాలతోనే పాలన చేశారు. తన సొంత మీడియాకు ప్రభుత్వం ద్వారానే సాలరీస్ ఇచ్చారన్న ఆరోపణలూ ఎదుర్కొన్నారు.

## "ఆ వైద్యుల వైద్య , సామాజిక సేవలు ప్రశంసనీయమైనవి "



**విజయవాడ పశ్చిమ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డాక్టర్ కే .సురేష్ కుమార్ ,డాక్టర్ ఈదర కృష్ణమూర్తి వారి వారి ప్రత్యేక విభాగాలలో వైద్య , ఇతర సామాజిక సేవలు ఎంతో ప్రశంసనీయమైన వని ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు అన్నారు .జూలై 1 సోమవారం /"జాతీయ వైద్యుల దినోత్సవం" సందర్భంగా ఐఎంఏ గుంటూరు శాఖ నిర్వహించిన విశిష్ట సేవలందించిన వైద్యుల సన్మాన సభకు ఆయన అధ్యక్షత వహించారు .డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ సైకియాట్రిస్ట్ గా డాక్టర్ కే .సురేష్ కుమార్, వైద్యునిగా అధ్యాపకునిగా ,ఆచార్యునిగా బహు ముఖప్రజ్ఞను కనపరిచారు అన్నారు .అలానే డాక్టర్ ఈదర కృష్ణమూర్తి మధుమేహం చికిత్స, ముందు జాగ్రత్తలతో మధుమేహమున నిరోధించటంతో ప్రజల్ని చైతన్యవంతులు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వారి సేవలను గుర్తించే ఐఎంఏ గుంటూరు శాఖ ఈ ఇద్దరినీ ఈ సంవత్సరం సన్మాన కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు .సభలో పాల్గొన్న ఐఎంఏ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ బూసిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సురేష్ కుమార్ సోషల్ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా చాలామందికి పరిచయస్తులన్నారు .ఆయన పోస్టులు విజ్ఞానదాయకంగా,మానవ సంబంధాలను పెంపొందించేవిగా ఉంటాయన్నారు .డాక్టర్ కృష్ణమూర్తి మధుమేహ వైద్య నిపుణులుగా మాత్రమే కాక తన స్వగ్రామంలోనూ ..సొంత జిల్లాలోనూ అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. సభలో డాక్టర్ కే సురేష్ కుమార్, డాక్టర్ ఈదర కృష్ణ మూర్తులను ఐఎంఏ గుంటూరు శాఖ కార్యవర్గం ,సీనియర్ వైద్యులు ఘనంగా సన్మానించారు .అనంతరం ఇరువురి వైద్య సేవలను కొందరు వైద్యులు కొని ఆడారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ కే సురేష్ కుమార్ మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ కేజీకే గుప్త స్ఫూర్తితో జీవితంలో ఎన్నో విజయాలు సాధించానన్నారు .సైకియాట్రిస్ట్ గా జీవితం ప్రారంభించి ఆచార్యునిగా ఎదిగి ఎంతోమంది కొత్త తరం సైకియాట్రిస్టులను తయారు చేయడం తనకెంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. తనను గుర్తించి , సన్మానానికి ఎంపిక చేసినందుకు గుంటూరు ఐఎంఎస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు .మరో సన్మాన గ్రహీత ఈధర కృష్ణమూర్తి మాట్లాడుతూ తన సొంత జిల్లా ఒంగోలులో స్థిరపడాల్సిన నేను గుంటూరులోని మిత్రులు, బంధువుల ప్రభావంతో ఇక్కడే ఉండి పోవాల్సి వచ్చిందన్నారు. గుంటూరు వైద్యులు తనఅందించిన ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. ప్రత్యేకంగా డాక్టర్ పి.వి .రాఘవ శర్మ ,డాక్టర్ పి .విజయ అందించిన సహకారం నా జీవితాన్ని మలుపు తిప్పిందన్నారు .జాతీయ వైద్యుల దినోత్సవం రోజున ఐఎంఏ గుంటూరు శాఖ తనను సన్మానించడం ఎంతో సంతోషకరమని ,అందుకు తనను ఎంపిక చేసిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు .జాతీయ వైద్యుల దినోత్సవం కార్యక్రమంలో ఐఎంఏ గుంటూరుశాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ వెలగా మహేష్ ,సంయుక్త కార్యదర్శి డాక్టర్ బి .సాయికృష్ణ సీనియర్ వైద్యులు డాక్టర్ జి బాబురావు, డాక్టర్ సిహెచ్. విశ్వేశ్వరరావు డాక్టర్ వైవిఎస్ ప్రభాకర్,డాక్టర్ పివి రాఘవ శర్మ ,డాక్టర్ పి విజయ ,డాక్టర్ ఐ వి ఎల్ నరసింహారావు ,జిఎంఎ అధ్యక్షులు డాక్టర్ వై సంజయ్ కార్యదర్శి డాక్టర్ జి రాజేష్ సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు ,అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్ధికంగా బలోపేతం అయ్యేలా ఆలోచనలు చెయ్యాలి

■ సహకార శిక్షణ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఎమ్ రామమోహనరావు పిలుపు



**విజయవాడ పశ్చిమ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రాథమిక మత్స్య సహకార సంఘములను మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘములగా ఏర్పాటుచేసుకుని, సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఎప్పటికప్పుడు కార్యవర్గ సమావేశాలను జరుపుకుంటూ పారదర్శకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించుకుని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ఆలోచన చేయాలని సహకార శిక్షణ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ యం. రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. మత్స్యకార సంఘాల బలోపేతంపై మంగళవారం స్థానిక గవర్నర్ పేటలోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మత్స్యశాఖ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశానికి సహకార శిక్షణ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ యం. రామ్మోహన్‌రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తి దారులు వ్యాపార కార్యకలాపాలతో బలోపేతం అవుతాయన్నారు. ఉత్పత్తి దారులు ప్రతి ఒక్కరు సంఘ సభ్యులుగా నమోద్కె సంఘాని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వి. పెద్దిబాబు మాట్లాడుతూ ఫిష్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎఫ్‌పిఓ)లు ఏర్పాటు చేయడం ద్వారా సంఘానికి వ్యాపారాలు వివిధ రకాలుగా చేయడానికి ఈక్విటీ సొమ్మును ఎన్‌సిడిసి జాతీయు కోపరేటివ్ అభివృద్ధి సంస్థ అందించడం జరుగుతుందన్నారు. చేపలు, రొయ్యల విలువ ఆధారిత ఉత్పత్తులు చేప పిల్లల పెంపకం, చేపల ఉత్పత్తి కేంద్రాలు రంగు చేపల పెంపకం, ప్రోసెసింగ్ వంటి వ్యాపారాలు చేసుకోవాడానికి పెట్టుబడిని ఎఫ్ఎప్ పిఓల యాజమాన్యామునకు నిర్వహణ ఖర్చు నిమిత్తం 5 లక్షల రూపాయలు, ఈక్విటీ వాటాల కొరకు 10 లక్షల రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. మంజూరు చేసిన మొత్తాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మత్స్య సహకార సంఘాలు , మత్స్య రైతు ఉత్పత్తిదారుల సంఘాలు లాభాల బాటలో పయినించేలా ఎన్‌సిడిసి సహకారం అందిస్తుందన్నారు. ఎఫ్ఎఫ్‌పిఓ ఆర్గనైజేషన్ మత్స్య శాఖ సంయుక్తంగా అందించే సహయ సహకాలను సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు జీవన విధానాన్ని ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారి వి. పెద్దిబాబు తెలిపారు. వ ం త్స్య సహకార సంఘ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు సి.యన్ చక్రాణి, ఎఫ్‌డివోలు, కె. నాగ భద్రరావు, పి.అఖిల, ఏఐఎఫ్ బి. శ్యామ్ లెనిన్ బాబు, మత్స్య శాఖ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ప్రచార కమిటీ వైస్ ప్రెసిడెంట్ జానీ మాస్టర్ పుట్టినరోజు వేడుకలు




**విజయవాడ పశ్చిమ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కార్యక్రమం పశ్చిమ నియోజకవర్గం లో స్థానిక 47వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయం వద్ద 47 డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం జనసేన పార్టీ ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు జానీ మాస్టర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ కార్యదర్శి వేమిన నాగరాజు హాజరై కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు కోసం పిఠాపురంలో ఆయన అహర్నిశలు కష్టపడి గెలుపుకు కృషి చేశారని అటువంటి జానీ మాస్టర్ పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఎమ్మెస్సార్ నాయుడు, రేఖపల్లి శ్రీనివాస్, కంది నాని, దాసరి దాస్, పడాల రాంబాబు, సోడిశెట్టి రమణ, జనసేన పార్టీ వీర మహిళలు బస్వా పద్మ, కోగంటి ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుస్తీ పోటీలకు ఏ పి జట్టుకు రోహిత్ ప్రాతినిధ్యం



**విజయవాడ పశ్చిమ జూలై 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 5 నుంచి 7 వ తేదీ వరకు ఉత్తరాఖండ్ రాష్ట్రం లోని ఉధంసింగ్ నగర్ లో జరిగే సబ్ జూనియర్ జాతీయ రెజ్లింగ్(కుస్తీ) పోటీలకు ఎన్ టి ఆర్ జిల్లా కు చెందిన ఎస్.రోహిత్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఎన్ టి ఆర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల చిత్తూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రోహిత్ కుమార్ 71 కేజీల గ్రీకో రోమన్ విభాగం లో బంగారు పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రోహిత్ కుమార్ ఎస్ కె పి వి వి హిందూ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. జాతీయ పోటీలకు రోహిత్ కుమార్ ఎంపిక కావడం పట్ల హిందూ హై స్కూల్ కమిటీ అధ్యక్షులు టి. శేషయ్య, కరెస్పాండె%శీ%ట్ గోపి శెట్టి మల్లయ్య,పాఠశాల కార్యదర్శి కె ఎల్ వి మోహనరావు,ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు,పి. ఇ. టి ఎం. వి సత్య ప్రసాద్ లు అభినందనలు తెలిపారు.

## హెల్పర్ల నిర్లక్ష్యం - విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నేలపాలు



**చేజర్ల జులై 02 (వార్తాప్రభ)** మండలంలోని మాముదూరు గ్రామ విద్యుత్తు లైన్ కి సంబంధించిన లక్ష రూపాయలు విలువ చేసే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆ గ్రామ విద్యుత్తు హెల్పర్ల నిర్లక్ష్యం వలన నేలపాలయ్యింది. అలాగే ఆ గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు వెలుగుతుండడం గమనార్హం. మండల విద్యుత్ శాఖ అధికారి చొరవ తీసుకొని పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు పగలు వెలగకుండా విద్యుత్తుని ఆదా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అలాగే లక్ష రూపాయలు విలువ గలిగిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అక్కడ నుండి సబ్ స్టేషన్ కి తరలించే విధంగా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పెద్ద మస్తాన్ సేవలు అభినందనీయం

పదవీ విరమణ సభలో ఎన్టిటిపిఎస్ అధికారులు




**ఇబ్రహీంపట్నం జూలై 02 (వార్తా ప్రభ ప్రతినిధి):**–డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ స్టేజ్ 3 లో గ్రేట్ 4 ఫోర్ మెన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న షేక్ పెద్ద మస్తాన్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ సభలో జెన్కో అధికారులు మాట్లాడుతూ పెద్ద మస్తాన్ ఉద్యోగిగా జన్కోలో చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అనారోగ్యంగా బాధపడుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని, పదవి విరమణ తర్వాత ఆయన శేష జీవితం ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. పెద్ద మస్తాన్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టిపిఎస్ అధికారులు, సహ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు

**విస్సన్నపేట జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కార్మికుల కోరికల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జులై 10వ తేదీన కార్మికులు ఉద్యోగులు వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో ర్యాలీ ప్రదర్శన తదితర కార్యక్రమాల లో జిల్లా పట్టణ మండల స్థాయిలలో జరిగే కోరికల దినోత్సవంలో పీహెచ్ సి లలో విధులు నిర్వహించే ఆశ వర్కర్లు పాల్గొననున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతుంది.

## నేనింతే... రైతు బజార్ నా అడ్డా.....

- ■ అక్రమాలకు అడ్డగా ఇబ్రహీంపట్నం రైతు బజార్.....
- ■ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ షాపు నిర్మాణం...
- ■ కౌన్సిలర్ భర్త సమీప బంధువు నిర్వాకం
- ■ గ్రిల్స్ తొలగించి ట్రాక్టర్ తో మెటీరియల్ తరలింపు...
- ■ చోద్యం చూస్తున్న వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు



**ఇబ్రహీంపట్నం జులై 02(వార్తా ప్రభ ప్రతినిధి):**– ఇబ్రహీంపట్నం రైతు బజారులో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఎవరి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే.. అధికారులు మాకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రైతు బజారు నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడటంతో యథా రాజా తథా ప్రజాలా తయారైంది.



**నేను లోకల్.. నేనింతే!** రైతు బజారులో పచారీ దుకాణం నిర్వహిస్తున్న వ్యాపారి రెండు రోజుల క్రితం ఓ కూరగాయల దుకాణం వ్యాపారి షాపును అక్రమంగా లాగేసుకున్నాడు. కూరగాయల వ్యాపారిని పక్కకు నెట్టేశాడు. బాధితుడు ప్రశ్నించగా నేను లోకల్... నువ్వు నాన్ లోకల్.. నన్నెవడు ఆపేది? నేనింతే! నీకు దిక్కున్నచోట చెప్పుకో! నన్నెవరు ఏం చేయలేరు.. అంటూ బెదిరించాడు. స్థానిక టీడీపీ కౌన్సిలర్ భర్త (న్యాయవాది) బావ అయిన పచారీ దుకాణం నిర్వాహకుడు అధికార పార్టీ అండతో తనపై దౌర్జన్యం చేసి తన షాపును లాగేసుకోవడమే కాకుండా అక్రమంగా దుకాణం నిర్మాణాన్ని ప్రారంభించాడని బాధిత కూరగాయల వ్యాపారి ఆరోపిస్తున్నాడు. అంతేకాకుండా నిర్మాణ మెటీరియల్ అయిన సిమెంట్ ఇటుక రాళ్లు, డస్ట్ ను రైతు బజారులో మధ్యలో వేశాడు. దీంతో వినియోగదారులు నడిచేందుకు వీలులేక అవస్థలు పడుతున్నారు. వినియోగదారులు నడిచే దారిలో నిర్మాణ మెటీరియల్ తీసివేసి పక్కన పెట్టుకోవాలని కోరిన పలువురు దుకాణదారులపై కూడా దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపిస్తున్నారు. నేనింతే! నన్నెవరూ ఏం చేయలేరని దుకాణదారులతో ఘర్షణకు దిగినట్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే రైతు బజారు లోపలికి ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు అనుమతి లేదు. అలాంటిది అక్రమ నిర్మాణ మెటీరియల్ దిగుమతి కోసం ఏకంగా రైతు బజారు ఇనుప గ్రిల్స్ ను కత్తిరించి ట్రాక్టర్ ను తీసుకొచ్చినట్టు వాపోతున్నారు. తన సమీప బంధువు అయిన టీడీపీ కౌన్సిలర్ మరియు అధికార పార్టీ అండతో పచారీ షాపు వ్యాపారి.. కూరగాయల దుకాణాన్ని లాక్కోవడమే కాకుండా అక్రమ నిర్మాణం కోసం తెగించి గ్రిల్స్ ను సైతం కత్తిరించాడని ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రైతు బజారు ఇన్ చార్జి ఈవో ఎందుకు మౌనంగా ఉన్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. రైతు బజారు అధికారుల సహకారం, అధికార పార్టీ అండదండలతోనే రైతు బజారులో దౌర్జన్యాలు, అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం రైతు బజారు అధికారులు షాపు నిర్మించాల్సి ఉంది. అయితే పచారీ షాపు యజమాని అక్రమంగా దుకాణం నిర్మాణాన్ని ప్రారంభిస్తే కనీసం అధికారులు అడ్డుకోవడం లేదు. ఇన్ చార్జి ఎస్టేట్ అధికారి ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో? తెలియని పరిస్థితి నెలకొంది. రైతు బజారులో అక్రమాలపై వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు. కార్యాలయానికి తాళం వేసి ఉంది. ఇప్పటికైనా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి రైతు బజారులో అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అలాగే కూరగాయల దుకాణం వ్యాపారికి తిరిగి దుకాణాన్ని కేటాయించి న్యాయం చేయాలని వ్యాపారులు కోరుతున్నారు.

## బంధము గుబాళించు గంధము




విలువైనది బంధము
సృష్టిలోనే అందము
చిన్ని సమస్యలతో
కాకూడదు దూరము
బంధాలకు విలువలు
ఇస్తేనే క్షేమము
మోదంతో బ్రతుకులు
అగును స్వర్గధామము
దండలో దారంలా
ఆధారం బంధము
నిత్యం కనుపాపలా
ఉంటేనే భద్రము
పవిత్రమైన బంధము
గుబాళించు గంధము
చిన్ని చిన్ని సమస్యలకు
విడిపోతే నష్టము
ఎన్నెన్నో బంధాలు
చూడంగా చిత్రాలు
మానవ మనుగడకవి
బలమైన స్తంభాలు

–గద్వాలసోమన్న,
9966414580

# అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే మా అంతిమ లక్ష్యం

■ పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

**పెద్ద వంగర జులై 2(వార్తా ప్రభ)** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే మా అంతిమ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. మంగళవారంపెద్దవంగర మండలం ఎల్ బి తండా గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడని ఆమె పేర్కొన్నారు. దానిలో భాగంగానే రైతులకు రైతుబంధు , రెండు లక్షల రైతు రుణమాఫీ హామీలను నెరవేర్చే దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కూని అయి విద్యా వైద్యం ఉ పాధిని కోల్పోయి నిరుద్యోగం విలయతాండం చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అంటూ 14 సంవత్సరాలు విద్యార్థులు మేధావులు ప్రజలు అనేక పోరాటాలు చేసి 1200 మంది విద్యార్థులు ఆత్మబలిదానాల చేసుకుంటే దాని ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, వచ్చిన తెలంగాణాను, కల్వకుంట్ల



చంద్రశేఖర్ రావు మాత్రం తన కుటుంబానికి బోగాల తెలంగాణగా మార్చుకున్నాడని, ఆమె ఎద్దేవాచేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో ఎర్రబెల్లి దయాకర్ రావు 15 సంవత్సరాల పాలనలో ఆయన, ఈ ప్రాంత ప్రజల్ని అన్ని విధాల సామాజిక దోపిడి చేసి, విద్య వైద్యం ఉపాధిని పూర్తిగా నిర్వీర్యం చేశాడని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు, ఈ ప్రాంతంలో ఉన్నాయే తప్ప ఎర్రబెల్లి మంత్రి అయిన తర్వాత ఒక కొత్త కాలేజీ, ఓ పాఠశాల ఓ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కూడా చేపట్టకపోవడం, ఆయన అవినీతి పాలనకు అద్దం పడుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలను ఆశయాలు నెరవేర్చాలని ఆలోచనతో ఎన్నికల్లో తను పోటీ చేయడం జరిగిందని, ఈ ప్రాంత ప్రజలు నాపై నమ్మకం ఉంచి అత్యధిక మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. కావున ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా, తను, కృషి చేస్తా అన్నారు.నియోజకవర్గ ప్రజలకు తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మెన్ వినోదరావుకు సన్మానం




**ఇబ్రహీంపట్నం జూలై 02 (వార్తా ప్రభ ప్రతినిధి):**–విద్యుత్ శాఖలో లైన్మెన్ గా గత 28 సంవత్సరాల నుంచి ఇబ్రహీంపట్నంలో సేవలందించి పలువురు మండలం పొందిన వినోద రావు సేవలు అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. లైన్మెన్ గా పదవి విరమణ చేసిన వినోద రావును దుశ్శాలువాతో సీతారామయ్య ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. మిగిలిన లైన్మెన్ లతా వినోదరావును ఆదర్శంగా తీసుకొని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. లైన్మెన్ వినోదర దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ను కలిసిన 104 ఉద్యోగులు



**పెనమలూరు జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ను 104 ఉద్యోగులు మంగళవారం నాడు పోరంకి లోని ఆయన కార్యాలయం నందున మార్యదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భముగా 104 ఉద్యోగుల వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.మీ యొక్క సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళతాను అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.104 ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు రాజు, వెంకటేశ్వరరావు 104 ఉద్యోగులు ఉన్నారు.

## పోలంపల్లి మునేరు డ్యామ్ కు నిధులు మంజూరు చేయాలి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని కోరిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 2 (వార్తప్రభ)**నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ పరిధిలో సాగునీరు సరఫరా నిమిత్తం మునేరు పై సుమారు 100 సంవత్సరాలు క్రితం నిర్వహించబడిన పోలంపల్లి డ్యాం మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు కొరకు మంగళవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్దన్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి వినతి పత్రం అందజేసి మునేరు డ్యాం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టుటకు నిధులు మంజూరు చేసి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు చేయడం జరిగింది

## తమిళ నాడు లో ముగిసిన తెలంగాణ రవాణా శాఖ అధికారుల పర్యటన



**హైదరాబాద్ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: రెండు రోజుల పర్యటన లో భాగం గా ఈ రోజు తెలంగాణ రవాణా శాఖ అధికారులు రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, ఉప్పల్ ఆర్ టి వో ఎన్.వాణి, కామారెడ్డి ఎం వి ఐ జింగ్లి శ్రీనివాస్ లు మీనం బాకం ఆర్ టి వో కార్యాలయాన్ని, బెసంత్ నగర్ ఫిట్ నేస్ సెంటర్ ని, నేషనల్ ఇన్ ఫర్మేటిక్ సెంటర్ ను సందర్శించి వాహన్ మరియు సారథి పోర్టల్ ద్వారా వాహనదారులకు అందిస్తున్న సేవల గురించి తెలుసుకున్నారు. వీరి వెంట తమిళ నాడు జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ సురేష్, ఆర్ టి వో సంపత్,శ్రీధర్, ఎంవి ఐ లు కావేరి, కార్తీక్ తదితరులు ఉన్నారు.

## ఇటుక అక్రమ బట్టీలకు రెవెన్యూ నోటీసులు



**ఇబ్రహీంపట్నం, జూలై 2 (వార్తా ప్రభ ప్రతినిధి):**– ప్రభుత్వ భూముల్లో ఇటుక అక్రమ బట్టీలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం సాగు చేస్తున్నామని చెప్పి దశాబ్దాలుగా ఇటుక బట్టీలు అక్రమంగా నిర్వహిస్తున్న ఇద్దరు వైసీపీ నాయకులకు రెవెన్యూ అధికారులు సోమవారం తాఖీదులు అందజేశారు. మూలపాడు గ్రామంలోని కృష్ణా నది పరీవాహక ప్రాంతం సర్వే నంబర్ 209 ప్రభుత్వ భూమిలో వైసీపీ నాయకుడు గొట్టుముక్కల పోతురాజు ఎన్నో ఏళ్ల నుంచి ఇటుక అక్రమ బట్టీలు నిర్వహిస్తున్నాడని గ్రామస్థుడు గొట్టుముక్కల వెంకయ్య తహసీల్దార్ కు ఫిర్యాదు చేశారు. కొటికలపూడి పరిధిలో ఆది ఆంధ్రా ఫీల్డ్ లేబర్ కో – ఆపరేటివ్ సొసైటీ పేరుతో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 121లో మరో వైసీపీ నాయకుడు గరికపాటి రాంబాబు ఎన్నో ఏళ్ల నుంచి ఇటుక అక్రమ బట్టీ నిర్వహిస్తున్నాడని జెట్టి శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో ప్రభుత్వ భూములను సాగు కోసం లీజుకు ఇవ్వలేదని, అయితే ఆ భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తూ అక్రమంగా అనుభవిస్తున్నారని నిర్ధారించారు. దీంతో బట్టీల నిర్వాహకులకు రెండు రోజులు సమయం ఇస్తూ తాఖీదులు అందజేశారు. కాగా వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయి, టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వైసీపీ నేతలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నో ఏళ్ల నుంచి ఇటుక అక్రమ బట్టీలు కొనసాగుతుంటే అధికారులు పట్టించుకోలేదని, కేవలం టీడీపీ నేతల ఒత్తిళ్లతోనే వైసీపీ నేతలపై ఈ చర్యలకు దిగుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### ఫిర్యాదుల మేరకే విచారించాం– రాజు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్

కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఇటుక అక్రమ బట్టీలు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు అందడంతో విచారణ చేపట్టాం. ప్రభుత్వ భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చాం. మాపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవు. బట్టీల నిర్వాహకులకు రెండు రోజులు సమయం ఇచ్చాం. లేకుంటే ఏపీ ల్యాండ్ ఎన్క్రోంజెమెంట్ యాక్ట్ 1938 ప్రకారం చర్యలు తీసుకుంటాం.

## వైసీపీ కార్పొరేటర్ మైలవరపు రత్న కుమారి భర్త పై దాడి

■ మైలవరపు దుర్గారావు పై సుత్తుల తో దాడి చేసిన టిడిపి, జనసేన కార్యకర్తలు

■ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన భవానిపురం పోలీసులు




**విజయవాడ పశ్చిమ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 44 వ,డివిజన్ లో మంగళవారం సాయంత్రం తెదేపా జనసేన పార్టీ నాయకులు వీరంగం సృష్టించారు. స్థానికుల,పోలీసుల కథనం ప్రకారం జండాదిమ్మ వివాదం లో తమపార్టీ జండాదిమ్మ కాపాడుకోడానికి యత్నించిన 44వ,డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి భర్త ,వైసీపీ సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావుపై దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన లో దుర్గారావు తీవ్రంగా గాయపడ్డారు.విజయవాడ చెరువు సెంటర్ లో ఉన్న వైస్సార్ సీపీ జెండా దిమ్మను పగలకొట్టిన టీడీపీ జనసేన కార్యకర్తల చర్యలకు అడ్డుకున్న వైసీపీ కార్పొరేటర్ భర్త మైలవరపు దుర్గారావు ఎందుకు పగలకొట్టారు అని అక్కడ ఉన్న తెలుగుదేశం, జనసేన కార్యకర్తలను గట్టిగా నిలేశారు. మా ఇష్టం ఇది మా ప్రభుత్వం అని చెప్పి వైసీపీ కార్పొరేటర్ భర్త మైలవరపు దుర్గారావు ను అసభ్య పదజాలంతో దూషించి ఆపై సుత్తులతో దాడి చేశారు.రక్తపు మాడుగులో బాధితుడు భవానీపురం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులకు పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాగా ఇది దుర్మార్గపు చర్యగా కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మీడియా సమావేశంలో తీవ్రంగా ఖండించారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే అధికార పార్టీని నాయకులు ఇలాంటి ఆగడాలకు పాల్పడ్డారని తన భర్తను హతమార్చదానికి కొందరు ఉద్దేశపూర్వకంగా రెచ్చిపోతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



## ఏపీ టెట్ నోటిఫికేషన్ రిలీజ్

### ఆగస్టులోనే పరీక్షలు, ఫలితాలు

**విజయవాడ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం మెగా డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్న ప్రభుత్వం అంతకు ముందే మరోసారి టెట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా టెట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి టెట్ ప్రిపరేషన్ కు దాదాపు నెల రోజులకు పైగా గడువు ఇచ్చారు. దీంతో ఈసారి మెగా డీఎస్సీ రాయాలనుకునే అభ్యర్థులకు పూర్తిస్థాయిలో ప్రిపేర్ అయ్యేందుకు వీలు కలిగింది. తాజాగా విడుదలైన ఏపీ టెట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 3 నుంచి 16వ తేదీ వరకూ టెట్ దరఖాస్తుల రుసుము చెల్లింపుకు అవకాశం కల్పిస్తారు. అలాగే ఈ నెల 4 నుంచి 17 వరకూ దరఖాస్తుల్ని స్వీకరిస్తారు. ఈనెల 16 నుంచి ఆన్ లైన్ లో మోడల్ పేపర్లు అందుబాటులో ఉంచుతారు. 25 నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అనంతరం ఆగస్టు 5 నుంచి 20వ తేదీ వరకూ పరీక్షలు నిర్వహిస్తారు.ఆగస్టు 10న ప్రైమరీ కీ, 25న ఫైనల్ కీ విడుదల ఉంటుంది. అనంతరం ఆగస్టు 30న ఫలితాలు ప్రకటిస్తారు.ఇందులో కేటగిరీల వారీగా చూసుకుంటే.. ఎస్జీటీ టీచర్లకు పేపర్ 1ఏ, స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీ టీచర్లకు పేపర్ 1బీ, స్కూల్ అసిస్టెంట్లకు పేపర్ 2ఏ, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్లకు పేపర్ 2బీ పరీక్షలు ఉంటాయి. అలాగే శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లకు ప్రత్యేకంగా ఇంగ్లీష్ నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షలు ఆన్ లైన్ లోనే ఉండబోతున్నాయి. రాష్ట్రంలో వివిధ కేటగిరీల కింద 16347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ ఆమోదం కూడా లభించడంతో త్వరలోనే ఇది విడుదల కాబోతోంది. ఆలోపు మెగా డీఎస్సీకి అర్హత అయిన టెట్ పరీక్షను మరోసారి నిర్వహించడం ద్వారా ఇంకా ఎవరైనా రాయాలనుకుంటే రాసే వీలును ప్రభుత్వం కల్పించింది. ఆగస్టు 30 కల్లా టెట్ పూర్తయితే అనంతరం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ 10లోగా ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీ చేస్తారు.

## ఇచ్చిన మాట నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా నాయుడు చంద్రబాబు

■ దళిత రత్న పరిశపోగు రాజేష్



**విజయవాడ పశ్చిమ జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఊరూరా పెన్షన్ల పండుగ సంబరాలు లబ్ధిదారులైన దళిత, బడుగు, బలహీన, మైనార్టీ, వర్గాల ప్రజల కళ్ళలో ఆనంద భాష్పాలు.. ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని దళితరత్న పరిశ పోగు రాజేష్ మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. సోమవారం స్వయంగా చంద్రబాబు పెనుమాక గ్రామంలో పెన్షన్లు ప్రారంభించడం... అలాగే రాష్ట్రంలో మంత్రులు శాసనసభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొని సచివాలయాల సిబ్బందితో కలిసి వృద్ధాప్య వితంతువులకు 7000 రూపాయలు దివ్యాంగులకి 6000 రూపాయలు డయాలసిస్ పేషెంట్లకు పదివేల రూపాయలు పూర్తి అంగవైకల్యం కలవారికి 15 వేల రూపాయలు పెన్షన్లను రాష్ట్రవ్యాప్తంగా అందజేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా గాని 65 లక్షల పెన్షన్ దారులకు నాలుగు వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయడం ఒక్క చంద్రబాబు నాయుడు కి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి దక్కిం దని రాజేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం మన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు గర్వకారణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళిత రత్న పరిశపోగు రాజేష్ ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

## జర్నలిస్టులకు టోల్ మినహాయింపు ఇవ్వాలి- ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



**న్యూఢిల్లీ:**ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ టోల్‌ఛార్జీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హైవే, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయింపు అమలు జరిగితే సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో పనిచేసేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుందన్నారు.

## పింఛన్ సొమ్మును కాజేసిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్

**కళ్యాణదుర్గం జులై 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శెట్టూరు మండల కేంద్రంలోని సచివాలయానికి సంబంధించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల మొత్తము వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్. మల్లికార్జున మంగళవారం రూ. 42,39,500లు డ్రా చేసి రూ. 36,94,500లు మాత్రమే పెన్షన్ పంపిణీ అధికారులకు పంపిణీ చేశారు. రూ. 5,45,000లు పంపిణీ చేయకుండా స్వంత ఖర్చులకు వాడుకున్నాడు.ఈ విషయము స్వయముగా వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్. మల్లికార్జున అంగీకరించి ఉన్నతాధికారులకు తెలియజేశారు.



# ఎన్ఆర్ఐ గిరిని కలిసిన మీడియా బృందం



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని మీడియా సోదరులు టిడిపి కూటమి ఘనవిజయ నికి కారణమైన ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిని కలిసి పట్టు శాలువాతో సన్మానిం చారు. టిడిపి విజయానికి పరోక్షంగా కారణమైన మీడియా సోదరులను ఆయన అభినందించి స్వీట్ బాక్స్ లు అందించారు. సమస్యల పరిష్కారంలో సమిష్టిగా పనిచేసేందుకు ముందుకు వెళదామన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సోదరుడు బిజెపి జిల్లా నాయకులు ఎం కమలాకర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వీట్ తినిపించారు. మీడియా ప్రతినిధులు పి శాంతభూషణం జె కిరణ్ కె రవి ఎం కిరణ్ కృష్ణ అరుణ్ వెంకటేశ్వరరావు అలియాస్ బుద్ద రావణాబ్రహ్మ ప్రసాద్ శ్రీను ఇసాక్ భారతీయ జనతా పార్టీ మండల ఓ బి సి అధ్యక్షులు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్ లో పుట్టినరోజు సంబరాలు



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ లో మీడియా మిత్రుడు కమలాకర్ మీడియా సోదరుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. రక్త సంబంధీకులు కుటుంబ సభ్యులు తో ఉండే సమయం కన్నా మీడియా రంగంలో వార్తల సేకరణలో ఇటు మీడియా మిత్రులతో అటు ప్రజలతో మమేకమై ఎక్కువ సమయం ప్రతిరోజు ప్రతి ఒక్క మీడియా సోదరుడు గడపడం జరుగుతుందని ఆయన చెప్పారు. అందుచేతనే తాను జనసంచారం కలిగిన నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహాల కూడలి సెంటర్ లో తన పుట్టినరోజు అందరి సమక్షంలో ప్రతి ఒక్కరికి గుర్తుండి పోయే విధంగా జరుపుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సోదరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి ముందస్తు చర్యలు

● గ్రామపంచాయతీ ఈ ఓ హరికృష్ణ



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** మండల కేంద్రంలో టీచర్స్ కాలనీలో గ్రామ సర్పంచ్ సాదు పాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో పైప్ లైన్ డ్రైనేజీ వ్యవస్థ తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ ఉపస ర్పంచ్ మాట్లాడుతూ అంటురోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

# ఆర్మీ జవాన్ ముత్తు ముళ్ల రామకృష్ణ రెడ్డి కి ఘన నివాళి

● ప్రకాశము జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి వి శివా రెడ్డి



**గిద్దలూరు, జూలై 2 (వార్తాప్రభ) :** రెండు రోజుల క్రితం ఆకస్మిక మరణం చెందిన ఆర్మీ జావాన్ రాచర్ల మండలం కాలువపల్లి గ్రామము చెందిన ముత్తు ముళ్ల రామకృష్ణా రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పుష్ప మాలవేసి నివాళులర్పించారు,ఆయన మాట్లాడు దేశ సేవకు అంకితం అయిన రామకృష్ణా రెడ్డి ఆకస్మిక మరణం చాలా బాధాకరం ఇటువంటి సంఘటన ఎప్పుడు జరగకూడదు అని ఈ సంఘటన దురదృష్ట సంఘటన అని వారి కుటుంబం సమాజానికి స్పూర్తి అని తెలియచేసారు. ఈ కార్యక్రమము లో అసెంబ్లీ కన్వీనర్ బ్రహ్మేశ్వర ప్రసాద్,గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,రాష్ట్ర కిసాన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పిడత ల రమేష్ రెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,జిల్లా కార్య దర్శి బి రాజ శేఖర్,జిల్లా స్ సి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు,జిల్లా కిసాన్ మోర్చ మెంబర్ రామకృష్ణా రెడ్డి పాల్గొనడం జరిగింది.

# నేషనల్ స్పోర్ట్స్ జర్నలిస్టు డే జరుపుకున్న మీడియా సోదరులు



**విస్సన్నపేట,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో మీడియా సోదరులు నేషనల్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ డే సందర్భంగా కేక్ కట్ చేసి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో సంఘ అధ్యక్షులు పి శాంతభూషణం మాట్లాడుతూ మీడియా అనేది సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ అని చెప్పారు. ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విస్సన్నపేటలో స్పోర్ట్స్ జర్నలిస్ట్ డే ను జరుపుకున్నామన్నారు ప్రింట్ మీడియా వార్తాపత్రికలు వారపక్షమాస పత్రికలు డిజిటల్ ప్లాట్ ఫారం వెబ్ సైట్ లు మరియు సోషల్ మీడియా టెలివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా మరియు రేడియో తదితర వార్తా సాధనాల ద్వారా దాదాపు ప్రతి వార్తా సంస్థ పెద్ద లేదా చిన్న క్రీడావార్తను కవర్ చేసే వ్యక్తి లను కలిగి ఉంటుందన్నారు. స్పోర్ట్స్ జర్నలిజం అనేది క్రీడలకు సంబంధించిన వార్తలు ఈవెంట్లపై దృష్టి సారించే ఒక ప్రత్యేక రకమైన రిపోర్టింగ్ స్పోర్ట్స్ పైన ఆసక్తి ఉన్న మీడియా సోదరులు మనలో కూడా మన మధ్యనే ఉన్నారు అన్నారు. ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం జూలై రెండవ తేదీ మనమందరం జరుపుకోవడం సంతోషకరంగా ఉన్నది ఆయన తెలియజేశారు. కొత్తగా ఏర్పడిన విస్సన్నపేట ప్రింట్ అండ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమస్యల సాధనతో పాటు ప్రజల పక్షాన ఉంటూ ప్రజల గొంతుగా సమస్యల సాధనకు సమిష్టిగా అడుగు వేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్సాకు జె కిరణ్ రావణ బ్రహ్మ కమలాకర్ ప్రసాద్ కృష్ణ సర్వేశ్వరరావు తదితర మీడియా సోదరులు పాల్గొన్నారు.

# విద్యుత్తుశాఖ లైన్ మెన్ మహానందికి ఘన సన్మానం



**నందవరం, జూలై 2 (వార్తాప్రభ) :** నందవరం విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తూ జూన్ 30వ తారీఖున పదవీ విరమణ పొందిన మహానందిని ,అతని భార్య కళావతిని విద్యుత్ శాఖ మండల ఏఈ నాగేంద్ర ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది మహానందిని , భార్య కళావతిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది, వక్తలు మాట్లాడుతూ మహానంది విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తున్నంతకాలం ప్రజలకు ఆయన అందించిన సేవలను వారు కొనియా డారు. పదవీ విరమణ అనేది అన్ని శాఖల ఉద్యోగస్తులకు సర్వసాధారణమే అని, లైన్మెన్ మహానంది తన ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న కాలంలోఎటువంటి ఒడిదుడుకులు లేకుండా తన ఉద్యోగాన్ని సాఫీగా నిర్వహించాడని అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నందవరం విద్యుత్ శాఖ సెక్షన్ ఆఫీసర్ నాగేంద్ర, మంత్రాలయం ఏడి విశ్వశాంతి స్వరూప్, ఏ ఈ గోవిందు, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ ఏడి రాఘవేంద్ర, ఈ ఆర్వో సుభాష్ చంద్రబోస్ , నందవరం లైన్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రెడ్డి, ఆలూరు సబ్ డివిజన్ విద్యుత్ శాఖ యూనియన్ డివిజన్ కార్యదర్శి దేవేంద్రప్ప, పత్తికొండ ఈఆర్ఓ, అకౌంట్ సెక్షన్ ఆఫీసర్ హుస్సేన్ గౌడ్, సహ ఉద్యోగులు, వివిధ గ్రామాల గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికులకు వసతుల సౌకర్యార్థం పనిచేయడం ఎంతో సంతోషాదాయకం

● మాజీ డి ఆర్ యు సిసి మెంబర్ మయూరి శ్యామ్ యాదవ్



**గూడూరు,జూలై 2 (వార్తాప్రభ) :** సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో డి ఆర్ యు సిసి మెంబెర్ గా గత నాలుగు సంవత్సరాల కాలం 2020-21,22,23 లకు గాను జూన్ 30వ తేదీతో నా కాలపరిమితి పూర్తవడం జరిగిందని,ఈ నాలుగు సంవత్సరాలలో రైల్వే స్టేషన్ మౌలిక సదుపాయాలు ప్రయాణికుల వసతుల సౌకర్యార్థం కొన్నింటిని పరిష్కారం చేయడం ఎంతో సంతోషదయకముగా ఉందన్నారు. ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికులకు సేవా చేసే అదృష్టం కలిగించిన రైల్వే డిఆర్ఎం మరియు ఇతర ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాట్లు శ్యామ్ అన్నారు. గూడూరు ఒకటవ రెండవ పట్టణాలను కలుపుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి చాలా కాలంగా మూసివేయబడడంతో కాలినడకదారులు ఎంతో ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, విజయవాడ లో జరిగిన డి ఆర్ యు సి సి మీటింగ్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పునరుద్ధరించాలని లికిత పూర్వకంగా సమస్యను తెలపడంతో తిరిగి ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ మీటింగ్ లలో చెన్నై రైల్వే గేట్ తిరుపతి రైల్వే గేట్ వెళ్ళు మార్గం ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఆ సమస్యను రైల్వే డివిజన్ అధికారులకు విన్నవించగా అధికారులు వెంటనే స్పందించి బ్లాక్ టాప్ రోడ్డు వేసి ద్విచక్ర వాహనదారులకు ఎంతో మేలు చేకూర్చబడిందని అన్నారు. అంతేకాకుండా కరోనా సమయంలో ఆపిన కొన్ని ట్రైన్స్ ను ఆ తెలపగా వాటిలో 13352 మరియు 12864 ఈరెండు ట్రైన్స్ ను తిరిగి పునరుద్ధం జరిగిందనీ శ్యామ్ పేర్కొన్నారు. . ఇదేవిధంగా సూళ్లూరుపేట నెల్లూరు వయా గూడూరు ట్రైన్ నెంబర్ 06751 మెమో ట్రైన్ నెల్లూరు నుండి గూడూరుకు తిరుగు ప్రయాణం అప్పుడు టికెట్స్ ఇవ్వని కారణంగా ప్రయాణికుల ఇబ్బందిని గుర్తించి దానిని కూడా డిఆర్ఎం దృష్టికి తెలపగా దానికి తిరుగు ప్రయాణంలో టికెట్స్ ఇష్యూ చేసి ప్రయాణికులకు ప్రయాణం చేసే దానికి అవకాశం కల్పించిన డివిజనల్ రైల్వే మేనేజర్ ,సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ లకి మరియు ఉన్నతాధికారులకు అదేవిధంగా గూడూరు స్టేషన్ మాస్టర్ పి.వి .రావు కి మరియు గూడూరు చీఫ్ కమర్షియల్ బుకింగ్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వరరావు కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. ఇది గాక మరి కొన్ని గూడూరు రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాల గురించి కూడా డి ఆర్ యు సి సి మీటింగులో వివరించడం జరిగింది లిలిముఖ్యంగా వందే భారత్ ట్రైను గూడూరులో స్టాఫింగ్.. కరోనా సమయంలో ఆగిన మరికొన్ని ట్రైన్స ను తిరిగి స్టాపింగ్ ఇవ్వడం .. నాలుగు ఐదవ ప్లాట్ ఫామ్ లో వెయిటింగ్ హాలు... దక్షిణం సైడు లిఫ్టు ఎక్సెటర్లు ఏర్పాటు చేయడం.... టిటిడి కౌంటర్ ఏర్పాటు... రైల్వే స్టేషన్లో మెడికల్ అసిస్టెన్స్ కొరకు వక డాక్టర్ మరియు వక నర్స్ 24 గంటలు ఉండే విధంగా ఏర్పాటుకు .... రెండవ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం వచ్చినప్పుడు నీళ్లు నిలబడుతున్న కారణంగా మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విషయం గురించి తెలిపి పై మౌలిక సదుపాయాలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని కూడా డివిజనల్ రైల్వే మేనేజర్ గా ని డి ఆర్ యు సి సి మీటింగులో మయూరి శ్యామ్ యాదవ్ కోరారు.... పునరుద్ధరించాలని లికిత పూర్వకంగా సమస్యను తెలపడంతో తిరిగి ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ మీటింగ్ లలో చెన్నై రైల్వే గేట్ తిరుపతి రైల్వే గేట్ వెళ్ళు మార్గం ద్విచక్ర వాహనదారులకు అత్యంత ప్రమాదకరంగా మారడంతో ఆ సమస్యను రైల్వే డివిజన్ అధికారులకు విన్నవించగా అధికారులు వెంటనే స్పందించి బ్లాక్ టాప్ రోడ్డు వేసి ద్విచక్ర వాహనదారులకు ఎంతో మేలు చేకూర్చబడిందని అన్నారు. అంతేకాకుండా కరోనా సమయంలో ఆపిన కొన్ని ట్రైన్స్ ను ఆ తెలపగా వాటిలో 13352 మరియు 12864 ఈరెండు ట్రైన్స్ ను తిరిగి పునరుద్ధం జరిగింది . ఇదేవిధంగా సూళ్లూరుపేట నెల్లూరు వయా గూడూరు ట్రైన్ నెంబర్ 06751 మెమో ట్రైన్ నెల్లూరు నుండి గూడూరుకు తిరుగు ప్రయాణం అప్పుడు టికెట్స్ ఇవ్వని కారణంగా ప్రయాణికుల ఇబ్బందిని గుర్తించి దానిని కూడా డిఆర్ఎం దృష్టికి తెలపగా దానికి తిరుగు ప్రయాణంలో టికెట్స్ ఇష్యూ చేసి ప్రయాణికులకు ప్రయాణం చేసే దానికి అవకాశం కల్పించిన డివిజనల్ రైల్వే మేనేజర్ ,సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కి మరియు ఉన్నతాధికారులకు అదేవిధంగా గూడూరు స్టేషన్ మాస్టర్ పి.వి .రావు కి మరియు గూడూరు చీఫ్ కమర్షియల్ బుకింగ్ సూపర్వైజర్ ఆరేటి వెంకటేశ్వరరావు కి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నానని మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు.

# కలెక్టరుగా రావిరాల మహేష్ కుమార్



**అమలాపురం ,జూలై 2 (వార్తాప్రభ) :** డా. బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త కలెక్టరుగా రావిరాల మహేష్ కుమార్ ను ఏపీ ప్రభుత్వం నియమించింది. 2016 ఐ ఎ ఎస్ బ్యాచ్ కు చెందిన మహేష్ కుమార్ తండ్రి నర్సయ్య మహబూబ్ నగర్ జిల్లాలో గతంలో తహశీల్దారుగా పనిచేశారు. 2016లో ఆల్ ఇండియాలో 189వ ర్యాంకుతో అత్యుత్తమ ఐ ఎ ఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. గతంలో కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పనిచేశారు. రాష్ట్రంలో వివిధ చోట్ల విధులు నిర్వహించారు. ఇప్పుడు ప్రతిష్టా త్మక జిల్లాగా పేరొందిన అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరుగా నియమితులయ్యారు.

# మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకి కిట్స్ పంపిణీ

**కృత్తివెన్ను,జూలై 2 (వార్తాప్రభ) :** మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాలెం నందు గ్రామ పెద్దల సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన స్టూడెంట్స్ కిట్స్ ను మండల విద్యాశాఖ అధికారి 2 ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం ఏసు పాదం విద్యార్థినీ విద్యార్థులకు అందచేయడం జరిగింది. కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో లోని విద్యార్థుల వసతులకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు నేడు పొందుతున్నారని, పదో తరగతి ఉత్తీర్ణత విషయంలోనూ సర్కారు బడులు ముందంజలో ఉన్నాయని ఎంఈఓ 2 ప్రసాద్ రావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ గ్రామ పెద్దలు మోకా సత్యనారాయణ, నాగిడి చెన్నకేశవరావు, బొడ్డు బాలకృష్ణ,నాగిడి గోవిందు, బొడ్డు ఏసు బాబు, నాగమల్లేశ్వరరావు, రామాంజనే యులు, మోకా రామకృష్ణ, నాగార్జున, వెంకన్న, మురళీకృష్ణ, నెల బాలుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# మ్రొక్కు తీర్చుకొనేందుకు తిరుపతికి సైకిల్ యాత్ర



**కాకినాడ రూరల్,జూలై 2 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,పిఠాపురం నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే పంతం నానాజీ విజయం సాధించినందుకు కాకినాడ రూరల్ నియోజకవర్గం రమణయ్య పేట నుండి తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొనుటకు సైకిల్ మీద వెళుతున్న జన సైనికుడు నరాల శ్రీనివాస్ సైకిల్ యాత్రను శాసన సభ్యులు పంతం నానాజీ ప్రారంభించారు.

# ఘనంగా నరసింహ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు



**తిరుపతి,జూలై 2 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి నాయకులు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకుని నరసింహ యాదవ్ ను సాలువతో ,పూలమాలతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అశేష జనవాహిని మధ్య నరసింహ యాదవ్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు హేమంత్ కుమార్, చింతా భరణి యాదవ్ మాట్లాడుతూ అందరిని సమన్వయం చేసి పార్టీని ముందుకు తీసుకుపోవటంలో నరసింహ యాదవ్ చూపిన కృషి అమోఘం అన్నారు. పార్టీకి ఘనవిజయం చేకూర్చటంలో ఆయన చూసిన చొరవకు ఆయనకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. ఇలాంటి పుట్టిన రోజులను మరెన్నో జరుపుకోవాలని అన్నారు. అనంతరం నరసింహ యాదవ్ ప్రతి ఒక్కరిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సురేష్ బాబు కి డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి,జూలై 2 (వార్తాప్రభ) :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధన విద్యార్థి పొట్లదుర్తి సురేష్ బాబు కి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. సురేష్ బాబు ప్రొఫెసర్ జి. శ్రీనివాసులు పర్యవేక్షణలో పర్ఫామెన్స్ ఎనాలసిస్ ఆఫ్ ఎం ఎస్ టి రాడార్ యూజింగ్ వేరియస్ వేవ్ లెట్స్ విత్ ఓవర్లాప్డ్ గ్రూప్ శృంకేజ్ అనే అంశంపై పరిశోధన చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు సురేష్ బాబుకు విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు సీఈ దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. సురేష్ బాబు ప్రస్తుతం ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ సి ఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సురేష్ బాబును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి , అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్స్ ప్రారంభం - ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీలరావు





**తిరువూరు,జూలై 2 (వార్తాప్రభ) :** 2024-25 విద్యా సంవత్సరానికి తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .సు శీలరావు తెలిపారు. బిఏ ,బీకాం, బీఎస్సీలలో సింగిల్ మేజర్ ప్రోగ్రామ్లలో ఏదైనా ఒకదానిని ఎంచుకొని ఆన్లైన్ విధానం ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు .విద్యార్థుల అభ్యర్థన మేరకు ప్రస్తుత విద్యా సంవత్సరంలో కెమిస్ట్రీ సింగిల్ మేజర్ గా కొత్త కోర్సు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రస్తుతం తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సింగిల్ మేజర్ కింద బిఏ హిస్టరీ ,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ జువాలజీ, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ కెమిస్ట్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. మైనర్ కోర్సుల కింద ఎకనామిక్స్, కామర్స్, బోటనీ, మ్యాథమెటిక్స్, జువాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపాల్ వివరించారు. పూర్తి వివరాల కోసం కళాశాలలోని కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**మైలవరం,జూలై 2 (వార్తాప్రభ) :** స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రం సమీపంలో బుడమేరు వాగు నుంచి మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపు లోకి తీసుకున్నట్లు తహశీల్దార్ రాజేశ్వరరావు తెలిపారు.

# ఏపీలో పలువురు కలెక్టర్లు బదిలీ..!

**విజయవాడ, జూలై 2 (వార్తాప్రభ) :** శ్రీకాకుళం కలెక్ట ర్గా స్వప్నిల్ దినకర్, పార్వతీపురం కలెక్టర్గా శ్యామ్ప్రసాద్, విశాఖ కలెక్టర్గా హరీంద్ర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్గా కె.విజయ, అం బేద్కర్ కోనసీమ కలెక్టర్గా రావిరాల మహేష్ కుమార్, పల్నాడు కలెక్టర్గా అరుణ్బాబు, న ెల్లూరు కలెక్టర్గా ఆనంద్, తిరుపతి కలెక్టర్గా ఎస్. వెంకటేశ్వర్, అన్నమయ్య కలెక్టర్గా చామకూరి శ్రీధర్, కడప కలెక్టర్ శివశంకర్ లతోటి, సత్యసాయి కలెక్టర్గా చేతన్

# ఆత్కూరు లో నిమ్మ తోటను సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి



**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** మండలంలోని ఆత్కూరు గ్రామ శివారులోని నిమ్మ, మామిడి తోటలను ఎన్టీఆర్ జిల్లా ఉద్యాన అధికారి మంగళవారం బాలాజీ కుమార్ సందర్శించారు. గ్రామానికి చెందిన గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నూతక్కి రాంప్రసాద్ కు చెందిన నిమ్మ తోటను పరిశీలించిన బాలాజీ కుమార్ రైతు రాంప్రసాద్ కు నిమ్మ సాగుకు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. డి హెచ్ ఒ బాలాజీ కుమార్ వెంట ఇబ్రహీంపట్నం మండల ఉద్యాన శాఖ అధికారి నీలిమ, రైతులు ఉన్నారు

# అ.వో.ప గుడివాడ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే మరియు సిఏ డే కార్యక్రమాలు





**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** సోమ వారం డాక్టర్స్ డే మరియు సిఏ డే సందర్భముగా గుడివాడలోని ప్రముఖ ఆడిటర్ పోకూరి లక్ష్మి రమ సుబ్రహ్మ ణ్యం ని సన్మానించడం జరిగినది. అదేవిధంగా డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ యురాలజిస్ట్ పెరుమళ్ళ సందీప్ ని సన్మానించడం జరిగింది మరియు సేవా కార్యక్రమంలో భాగంగా మందపాడు లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఒక్కొక్కరికి 200 రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులు టవల్, పేస్ట్ బ్రష్ సర్ఫ్ ,సోప్ లాంటి తదితర వస్తువులను ఒక కిట్టుగా తయారుచేసి వృద్ధులకు అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ & ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) గుడివాడ అధ్యక్షుడు కసెట్టి శ్రీనివాస్ మరియు సెక్రటరీ ఎందూరు శ్రీనివాస్ ట్రెజరర్ విస్సంశెట్టి కిరణ్ కుమార్ మరియు పోకూరి రామకృష్ణ పోకూరి శ్రీనివాస్ ఉమామహేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధ్యక్షులు కసెట్టి శ్రీనివాస్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర భద్రం...ఆదమరిస్తే అంతే సంగతులు...!

● గణపవరం నుంచి శోభనాపురం వెళ్లే రహదారి గుంతల మయం ● నరకానికి తలుపులు తెరిచి ఉన్న మలుపులు ● మలుపుల వద్ద మార్జిన్ లేక అవస్థలు పడుతున్న వాహన చోదకులు ● పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**వాహన చోదకులూ....జర భద్రం. ఆదమరిచారో.....అంతే సంగతులు.ఈ రహదారిలో మలుపులు నరకానికి తలుపులు తెరిచి ఉన్నాయ్.జర చూసుకొని పోండ్రి....! లేదంటే...... ప్రాణాలపై ఆశలు వదులుకోవడమే... ఆ రహదారి ఏదనుకుంటున్నారా....? ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం గణపవరం నుంచి శోభనాపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి. ఇప్పటికైనా ఎరుకయ్యిందా....?**



**మైలవరం,జూలై 2 (వార్తాప్రభ) :** మండలంలోని గణపవరం గ్రామం మీదగా శోభనాపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి అధ్వానంగా తయారయింది.ఈ రహదారిలో మలుపులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి.అసలే రోడ్డు గుంతల మయంగా మారిందనుకుంటే మలుపులు(టర్నింగ్ లు) వద్ద ఇరువైపులా మార్జిన్ లేకపోవడంతో ఇక్కడ రెండు వాహనాలు ఎదురైతే తప్పుకునే వీలులేకుండా ఉంది.ముఖ్యంగా గణపతి గట్టు దాటిన తర్వాత వచ్చే మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపులా మార్జిన్ ధ్వంసం అయ్యి కింద అగాథం కనిపిస్తుంది.ఏమరుపాటుగా ఇంకో వాహనం ఎదురు వస్తే జరిగే నష్టం ఊహించలేనిది.ఈ మలుపు వద్ద 12 అడుగుల రోడ్డు తప్ప మార్జిన్ కూడా లేదు. కనీసం తప్పుకునే ఆస్కారం కూడా లేదు.ఈ రహదారిలో ప్రయాణం అంటే ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్టే నని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఈ రహదారి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది.నిత్యం జన సంచారం కలిగి ఉండే ఈ దారి వెంట ఇలా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం వల్ల వచ్చే పోయే ప్రయాణికులు భయపడు తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ఈ రహదారిని అభివృద్ధి చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలనకు స్థానికులు కోరుతున్నారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్మిత కు అభినందనల వెల్లువ

● ఐ సి యు లో చికిత్స పొందుతున్న రోగి కి పెన్షన్ ఇచ్చిన స్మితరాజ్ ●మానవత్వాన్ని చాటుకున్న పంచాయతీ సెక్రటరీ ఏటుకూరి



**జి.కొండూరు,జూలై 2 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా, జి. కొండూరు మండలం,జి కొండూరు గ్రామంలోని గ్రామ సచివాలయం-2 లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న స్మితరాజ్ పై అభినందన లు వెల్లువెత్తాయి.అనారోగ్యంతో విజయవాడ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో ఐ సి యు లో చికిత్స పొందుతున్న వ్యక్తి కి స్వయంగా వెళ్లి ఫించన్ అందజేశారు.గ్రామానికి చెందిన పజ్జూరు కొండలరావు(కల్లుగీత కార్మికుడు) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ లోని అను హాస్పిటల్ లో ఐ సి యు లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వర రావు మానవత్వం చాటుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న కొండలరావు కు పెన్షన్ సొమ్ము అందజేయాలని గ్రామ సచివాలయం-2 పరిధికి చెందిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ స్మితరాజ్ కు చెప్పడంతో ఆమె ఈనెల 2వ తేదీ మంగళవారం ఆసుపత్రి కి వెళ్లి రూ.7000 లు పింఛన్ సొమ్ము అందజేశారు.మానవత్వంతో అంతదూరం వెళ్లి పెన్షన్ అందజేసిన స్మిత ను పలువురు ప్రశంసించారు.

# "విశ్వకర్మలు" వైద్యులు గానూ రాణించాలి : ప్రముఖ వైద్యులు డా॥ కె.వెంకట్రావ్

**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** సమాజంలో వివిధ రంగాలలో రాణిస్తున్న విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ విద్యార్థులు వైద్య వృత్తిని చేపట్టాలని ప్రముఖ వైద్యులు డా॥ కె.వెంకట్రావ్ ( ముదినేపల్లి) విధ్యార్థులకు సూచించారు. సోమవారం రాత్రి పట్టణ విశ్వకర్మ బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగిన డాక్టర్స్ డే వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్య వృత్తి గౌరవప్రదమే అయినా అంతకు మించి పవిత్రమైనదని, ఆత్మసంతృప్తి నిచ్చేదని పేర్కొన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా ఈ వేడుకలను జరుపుతూ భగవత్ స్వరూపులైన వైద్యులను, వైద్య సహాయకులనూ గౌరవిస్తున్నామన్నారు. ఈ ఏడాది పదోతరగతిలో మెరిట్ సాధించిన 15మంది విద్యార్థులకు వైద్యుల చేత ప్రశంస పత్రాలు, స్వర్ణ పతకాలను, వెయ్యి రూపాయల నగదు స్కాలర్షిప్‌లను విద్యార్థులకు అందజేశారు. సంఘ పట్టణ శాఖ అధ్యక్షుడు వసుధ బసవేశ్వర రావు మాట్లాడుతూ సంఘ కార్యక్రమాలను వివరించారు. సభలో ఉపాధ్యక్షుడు కృష్ణ కిషోర్, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ కార్యదర్శి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నేత భవిరి శంకర నాథ్, విశ్వబ్రాహ్మణ సంఘ



అధ్యక్షుడు దాకోజు నగేష్, మండా అప్పారావు, అరసవిల్లి నాగాచారి, మహిళ సంఘ నేత ఉమాదేవి, వైద్యులు నవీన్ కుమార్, కోడూరు శ్రీనివాస్ రావు, ఘంటసాల త్రినాథ్, జె.వి.ఎల్. నరసింహారావు, సంఘీయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ను రద్దు చేయాలి : గుడివాడ పట్టణ కార్యదర్శి సమీర్

**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** నీట్ పరీక్ష పత్రాలు లీకేజీ పై జరుగుతున్నటువంటి అవకతవకలపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్న తరుణంలో అనేక విద్యార్థి సంఘాలు కలిసి ఈనెల జులై 04 వ తేదీన జరగనున్నటువంటి దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరడం జరుగుతుంది. వీటిలో భాగంగా ముఖ్యంగా ప్రధాన డిమాండ్ గా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ) ను రద్దు చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్లకు ఆమోదించిన తప్పనిసరిగా నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా



చేయాలి, ఐఐటీ ముంబై నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు ఉన్నటువంటి విద్యార్థి నాయకులపై పెట్టినటువంటి అక్రమ కేసులను ఎత్తివేయాలని, నీట్ నెట్ ప్రశ్నాపత్రాలు లీక్ చేసినటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. కావున కృష్ణాజిల్లా లోని గుడివాడ పట్నంలో గల విద్యాసంస్థలు అన్ని జులై 4వ తేదీన జరగనున్నటువంటి బంద్ ను జయప్రదం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గుడివాడ పట్టణ కార్యదర్శి ఎస్. సమీర్ తెలిపారు.



జై వాసవి జై జై వాసవి వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ క్లబ్ వారీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంట్స్ డే సందర్భంగా.. సిహెచ్ వి రామారావు ని మరియు డాక్టర్ కె. జోగేశ్వరరావు ని మన క్లబ్ తరఫున ఘనంగా సత్కరించి, చిరు జ్ఞాపికములు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వాసవియన్ నీలిశెట్టిశ్రీనివాసరావు, కార్యదర్శి వాసవియన్ పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జి), గ్రేటర్స్ కమిటీ చైర్మన్ వాసవియన్ పాబోలు సత్యనారాయణ పూర్వ అధ్యక్షులు వాస్వియన్ మండ సాయిబాబా మరియు పూర్వపు అధ్యక్షులు వాసవియన్ బచ్చు మురళీ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

**-గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :**



కొన్ని అనారోగ్య కారణాల వల్ల విజయవాడ అయ్యప్ప నగర్ లో నివాసం ఉంటున్న గుడివాడ పట్టణం 11వ వార్డ్ వాస్తవ్యులు సమీరున్నిస గారి వృద్ధాప్య పింఛన్ 7000 రూపాయల ను మంగళవారం విజయవాడ లో వారు ఉంటున్న నివాసానికి వెళ్లి టీడీపీ నాయకులు సయ్యద్ జబీన్ అందజేస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భాష, సచివాలయం సిబ్బంది నాగరాజు మరియు అడ్మిన్ కైకాల చంద్ర శేఖర్ లు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :**

# అన్న ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడలో.. సమస్యల పరిష్కారానికి సహకరించండి.. రాష్ట్ర మంత్రులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** మంగళవారం ఏపీ సచివాలయంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్ లను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిసారు. తొలుత ఇరువురు మంత్రులకు ఎమ్మెల్యే రాము గౌరవ సత్కారం చేసారు. గుడివాడలో రోడ్ల సమస్యలపై ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో ఎమ్మెల్యే రాము ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ముఖ్యంగా గుడివాడ రోడ్ల దుస్థితిని ప్రత్యేకంగా మంత్రి జనార్ధన్ రెడ్డికి సవివరంగా వివరించారు. ప్రధాన రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేసారు. ఈ క్రమంలో రోడ్ల సమస్యల పరిష్కారానికి.. అధికారుల రూపొందించిన అంచనాల నివేదికలను మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే రాము అందజేసారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విజ్ఞప్తులకు మంత్రి జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ముందుగా గొతులు పూడ్చుడానికి నిధులు విడుదల చేస్తానని మంత్రి జనార్దన్ రెడ్డి తెలియజేసారు. ప్రాధాన్యత క్రమంలో.. ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి జనార్దన్ రెడ్డికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలియజేశారు.

**సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము :** అన్న ఎన్టీఆర్ నియోజకవర్గమైన గుడివాడ అభివృద్ధికి.. సహకరిస్తామని మంత్రులు హామీ ఇచ్చారన్నారు. మన గుడివాడ అభివృద్ధి కోసం అవకాశమున్న ప్రతి చోటికి వెళతాను.. సాధ్యమైనంత వరకు నిధులు సాధించుకు వస్తాను. అతి త్వరలో గుడివాడలో ఉన్న రోడ్లకు మోక్షం లభిస్తుంది. అత్యవసరంగా రోడ్లపై ఉన్న గుంతలను ముందుగా పూడుస్తాం. ముఖ్యంగా బైపాస్ రోడ్డు.. ఇతర ప్రధాన రహదారుల అభివృద్ధికి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గుడివాడలో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్న తన విజ్ఞప్తులకు.. మంత్రి జనార్దన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

# మాజీ మంత్రి కొడాలి నిర్లక్ష్యం ఫలితమే.. గుడివాడ కు నీటి సంక్షోభం..



**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** గుడివాడలో నీటి ఏద్దడికి ప్రధాన కారణం గత వైసిపి ప్రభుత్వ మాజీ మంత్రి కొడాలి నాని నిర్లక్ష్య ధోరణి అని గుడివాడ తాజా ఎమ్మెల్యే వెనిగడ్ల రాము ఆరోపిస్తున్నారు. గుడివాడ నీటి సరఫరా నిమిత్తం రెండు పంపులు చెరువులు ఉన్నప్పటికి గతంలో ఒక చెరువు కట్ట తెగిపోయి మూడు సంవత్సరాలు అవుతున్న సరే దానికి కనీసం మరమ్మతులు కూడా చేయించలేని అసమర్థ ప్రభుత్వం వైకాపా అన్నారు. ప్రజల సంక్షేమం పట్టని నాటి నాయకుల నిర్వాకం అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు గుడివాడ నీటి ఎద్దడి సంభవించిందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. అయితే ఎమ్మెల్యే రాము నేటి సరఫరా ప్రాంతాన్ని రెండు దఫాలుగా సందర్శించి అధికారులు సిబ్బందితో పరిస్థితుల సమీక్షించి దానికి కావాల్సిన మరమ్మత్తులు నిధులు కోసం ప్రతిపాదనలతో పురపాలక సంఘం ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి కావాల్సిన నిధులు ప్రభుత్వం వద్దకు ఇప్పటికే ఫైల్ పంపించి.. శాంక్షన్ అయ్యే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గుడివాడ ప్రజల ఆకాంక్ష మేరకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు దూర దృష్టితో తన తండ్రి హయాంలో ఒక పంపుల చెరువు నిర్మాణం జరగా మరో చెరువు కోసం తాను ఎమ్మెల్యేగా ఉండగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి తో గుడివాడ ప్రజలకు ఏ రోజు నీటి కొరత లేకుండా చేయడం జరిగింది. గడిచిన 20 ఏళ్లుగా తన మాయ మాటలు బురిడీ వేషాలతో కాలం పబ్బం గడిపిన మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన నిర్లక్ష్యానికి నేడు గుడివాడలో తీవ్రమైన నీటి సంక్షోభం వెంటడుతుందని అన్నారు. గాడి తప్పిన గుడివాడ కు పూర్వవైభవం తెచ్చేవిధంగా సమిష్టి సాధన తో కృషి చేయడం జరుగుతుంది అన్నారు. గుడివాడ ను అన్ని రంగాల్లోను అభివృద్ధిపరచడానికి ఎన్ని సంవత్సరాలు. పడుతుందో అన్న సందేహం ప్రజల్లో నెలకుంది. అయితే తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కార్యదక్షతకు ఇది పెను సవాల్ గా నిలుస్తుందని చెప్పుకోవచ్చు..

# టిడ్కో గృహాలను.. బ్యాంక్ అధికారులు స్వాధీనం చేసుకుంటామనడం దారుణం : సిపిఎం..

**గుడివాడ,జూలై 2 (వార్తాప్రభ) :** టిడ్కో కాలనీలో యూనియన్ బ్యాంక్ అధికారులు 60 రోజుల్లో బకాయిలు చెల్లించకపోతే అపార్ట్మెంట్ స్వాధీనం చేసుకొని వేలం వేస్తామనడం దారుణమని సిపియం పట్టణ కమీటి కార్యదర్శి బసవ అరుణ అవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక గౌరీశకంరపురంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్‌ని అరుణా తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నెలవారీగా బ్యాంక్ రుణాల డబ్బులు కట్టించుకునే విధంగా మార్పులు చెయ్యాలన్నారు. ఒకేసారి 30 వేలు, 40 వేలు చెల్లించలేరన్నారు. టిడిపి ప్రభుత్వం రుణమాఫీ చేస్తామాని హామి ఇవ్వడం జరిగిందని, బ్యాంక్ అధికారులు టిడ్కో లబ్దిదారులకు కొంత సమయం ఇవ్వాలన్నారు. దీనికి బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించి నెలవారీగా కిస్తీల మార్పుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆర్.సంగమ్మ, నూరున్సీ, గౌస్, దుర్గ, పార్వతి,



మాణిక్యమ్మ, అన్నపూర్ణ, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను ఢీకొట్టబోతున్న అల్లు అర్జున్?

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ ను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఢీకొట్టబోతున్నాడా? అనే ప్రశ్న తెలుగు ఫిల్మ్ నగర వర్గాల్లో చర్చకు దారితీసింది. వాస్తవానికి మెగా కుటుంబానికి, అల్లు అర్జున్‌కు మధ్య దూరం పెరిగిన సంగతి తెలిసిందే. అంతంత మాత్రంగా ఉన్న సంబంధాలు కాస్తా ఎన్నికల సమయంలో తీవ్రంగా విభేదించే స్థాయికి చేరాయి. దీనికి కారణం నంద్యాల నుంచి పోటీచేస్తున్న వైసీపీ అభ్యర్థికి అల్లు అర్జున్ మద్దతివ్వడమేకాదు.. స్వయంగా తన సతీమణితో కలిసి నంద్యాల వెళ్లి మరీ మద్దతు పలికారు.



**వార్తాప్రభ సినిమా..**

**తిరిగి కలిసిపోలేనంత దూరం..** అదే సమయంలో పిఠాపురం నుంచి పోటీచేస్తున్న పవన్ కల్యాణ్ తరఫున బన్నీ తండ్రి అల్లు అరవింద్ తో సహ మెగా కుటుంబ సభ్యులంతా అక్కడికి వెళ్లి స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. బన్నీ మాత్రం ట్వీట్ తో సరిపెట్టారు. దీంతో పవన్ అభిమానులు ఒక్కసారిగా అల్లు అర్జున్ పై భగ్గుమన్నారు. పవన్ విజయం సాధించిన తర్వాత కూడా బన్నీ మళ్లీ ట్వీట్ తో సరిపెట్టారు. దీంతో మెగా కుటుంబానికి, అల్లు అర్జున్ కు మధ్య ఉన్న విభేదాలు తిరిగి కలిసిపోలేనంత దూరానికి చేరుకున్నాయి.

**రెండు వారాలు డేట్లు ఇస్తే చాలు..** ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు, ఉస్తాద్ భగత్ సింగ్, ఓజీ సినిమా షూటింగ్స్ లో పాల్గొన్నారు. తాజాగా హరిహర వీరమల్లు నిర్మాత ఎం.రత్నం మాట్లాడుతూ పవన్ కల్యాణ్ మూడు వారాలు డేట్లు ఇస్తే వీరమల్లును డిసెంబరులో విడుదల చేస్తామని ప్రకటించారు. డిసెంబరు ఆరోతేదీన పుష్ప2 విడుదల కాబోతోంది. ఆగస్టు 15న విడుదల కావాల్సిన ఈ సినిమా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విడుదలచేస్తే పరాజయం పాలవుతుందనే అనుమానంతో నిర్మాత, దర్శకులు డిసెంబరు ఆరుకు వాయిదా వేశారు. సినిమా బాగా రాకపోవడంతో సన్నివేశాలను దర్శకుడు సుకుమార్ మళ్లీ తీస్తున్నారని చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ డిసెంబరులో హరిహర వీరమల్లు విడుదలైతే తన చినమామయ్య, డిప్యూటీ ఎం అయిన పవన్ ను బన్నీ ఢీకొట్టబోతున్నాడని తెలుగు సినీ పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# అత్యంత అరుదైన రికార్డ్ నెలకొల్పిన 'కల్కి'



పాన్ ఇండియా డార్లింగ్ ప్రభాస్ కథానాయకుడిగా నటించిన కల్కి చిత్రం సంచలన విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ క్రమంలోనే అత్యంత అరుదైన రికార్డును నెలకొల్పింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని భారతీయ సినీ ప్రేక్షకులు విజువల్ వండర్ గా కీర్తిస్తున్నారు. అన్ని భాషల్లోని ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంటోంది. విడుదలైన మొదటిరోజే రూ.191.5 కోట్లు రాబట్టి మొదటిరోజు ఎక్కువ కలెక్షన్లు రాబట్టిన మూడో చిత్రంగా నిలబడింది. అద్భుత దృశ్యకావ్యమంటున్నారు బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న కల్కి ప్రపంచ వ్యాప్తంగా రూ.500 కోట్ల వసూళ్లు రాబట్టింది. దీనికి సంబంధించిన వివరాలను నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ట్విటర్ వేదికగా ప్రకటించింది. గురువారం విడుదలైన ఈ సినిమా శుక్రవారం, శనివారం, ఆదివారంతో రూ.500 కోట్ల క్లబ్ లో చేరింది. దీనిపై డార్లింగ్ అభిమానులు సామాజిక మాధ్యమాలను హోరెత్తిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె లాంటి భారీ తారాగణం ఈ చిత్రంలో నటించింది. దీనిపై రజనీకాంత్, చిరంజీవి, మోహన్ బాబు, అల్లు అర్జున్ లాంటి నటులంతా కల్కి ఓ అద్భుతమన దృశ్యకావ్యమంటూ కొనియాడారు. అమితాబ్, ప్రభాస్ మధ్య సన్నివేశాలు సూపర్ అంటున్నారు అమితాబ్ బచ్చన్, ప్రభాస్ మధ్య వచ్చిన యాక్షన్ సన్నివేశాలు, విజువల్ వండర్ దృశ్యాలు సినీ ప్రియులను బాగా ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ సినిమాలోని పాత్రలను మహాభారతంతోపాటు పురాణాలకు లింక్ కుదర్చడంతో కర్ణుడికి సంబంధించిన చరిత్ర విశేషాలు, రీల్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సినిమా క్లైమాక్స్ చూసివారంతా కల్కి2 ఎప్పుడొస్తుందా? అని ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా తొలిరోజే 191 కోట్ల రూపాయలకు పైగా రాబట్టడంతో తొలిరోజే రూ.100 కోట్ల కలెక్షన్లు కొల్లగొట్టిన సినిమాల జాబితాలో చేరింది. దేశవ్యాప్తంగా ఈ జాబితాలో మొత్తం 11 సినిమాలు ఉండగా అందులో ఆరు సినిమాలు డార్లింగ్ ప్రభాస్ వే ఉండటం గమనార్హం.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188